మన నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక
RNI : TGTEL / 25 / A4284
ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 75 | 09 సోమవారం, ఫిబ్రవరి 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-
హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ణ, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం



రిపోర్టర్లు కావలెను
మన నేషనలిస్ట్ వాయిస్
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న నేషనలిస్ట్ వాయిస్ మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9666023180.8096660656 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.


# మున్సిపల్ ఎన్నికలకు నోడల్ అధికారుల నియామకం

**హైదరాబాద్: ఫిబ్రవరి-08 నేషనలిస్ట్ వాయిస్**

తెలంగాణలో రెండ్రోజుల్లో జరగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం క్లస్టర్లవారీగా 9 మంది నోడల్ అధికారులను నియమించింది. TGSEC కార్యదర్శి లింగ్యానాయక్ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం.. సోమవారం ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు నోడల్ అధికారులు అందుబాటులో ఉండ నున్నారు. ఎన్నికలపై ఎవరైనా ఫోన్ ద్వారా 9247597066 నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగేలా చూడాలని, అందిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని నోడల్ అధికారులను ఆదేశించారు.





# పొలాల్లో కూలిపోయిన విమానం

**హైదరాబాద్ :ఫిబ్రవరి-08 నేషనలిస్ట్ వాయిస్**

కర్ణాటకలో ఆదివారం ఓ ప్రయివేటు శిక్షణా విమానం కుప్పకూలింది. విజయపుర జిల్లాలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఇంజిన్‌లో సాంకేతిక లోపం తలెత్తడంతో విమానం పొలాల్లో క్రాష్ ల్యాండ్ అయింది. ఈ ప్రమాదంలో కెప్టెన్, ట్రైనీ పైలట్ గాయపడ్డారు. వివరాల్లోకి వెళితే, రెడ్ బర్డ్ ఏవియేషన్‌కు చెందిన తేలికపాటి శిక్షణా విమానం కలబురగి నుంచి బెలగావికి బయలుదేరింది. మార్గమధ్యలో విజయపుర జిల్లా పరిధిలోని మంగళూరు సమీపంలోకి రాగానే ఇంజిన్‌లో సమస్య తలెత్తింది. దీంతో పైలట్లు విమానాన్ని పొలాల్లో అత్యవసరంగా దించే ప్రయత్నం చేయగా, అది అదుపుతప్పి కూలిపోయింది. ప్రమాద తీవ్రతకు విమానం ముందు భాగం నుజ్జునుజ్జయింది. ప్రమాద సమయంలో విమానంలో కెప్టెన్, ట్రైనీ పైలట్ ఇద్దరు మాత్రమే ఉన్నారు. సమాచారం అందుకున్న బాబలేశ్వర్ పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకున్నారు. స్థానికుల సహకారంతో గాయపడిన ఇద్దరినీ అంబులెన్స్‌లో సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిని కెప్టెన్ కునాల్ మల్హోత్రా, ట్రైనీ పైలట్ గౌతమ్ శంకర్‌గా కొన్ని నివేదికలు చెబుతున్నప్పటికీ, ఈ వివరాలను అధికారులు ఇంకా అధికారికంగా ధృవీకరించాల్సి ఉంది. ప్రాథమికంగా ఇంజిన్ వైఫల్యమే ప్రమాదానికి కారణమని భావిస్తున్నారు. కాగా, విమానం కూలిపోవడానికి ముందే కెప్టెన్, ట్రైనీ పైలట్ దూకేసినట్టు తెలుస్తోంది.

# కరీంనగర్ లో కాషాయ ప్రభంజనం

- బీజేపీని ఓడించేందుకు ఎంఐఎంతో కాంగ్రెస్ రూ.100 కోట్ల డీల్
- కరీంనగర్ లో కబడ్డీ ఆట మొదలైంది
- కాంగ్రెస్, ఎంఐఎం వర్సెస్ బీజేపీ మధ్య ఆట మెదలైంది
- పాకిస్తాన్ ను చిత్తు చేసినట్లుగా కాంగ్రెస్, మజ్లిస్ పార్టీలకు బుద్ధి చెప్పండి
- బీజేపీ నేతలకు ఇల్లు, కుటుంబం ముఖ్యం కాదు... దేశం, ధర్మమే ముఖ్యం
- రామాయణంలో రాముడికి గుర్తొచ్చేది రావణుడు మాత్రమే
- మహాభారతంలో పాండవులకు గుర్తొచ్చేది కౌరవులు మాత్రమే
- బండి సంజయ్ కు గుర్తొచ్చేది ఒవైసీ మాత్రమే
- నిన్న కాంగ్రెస్, ఎంఐఎం రహస్య సమావేశం పెట్టుకుంది
- బీజేపీ 50 సీట్లలో గెలవబోతోందని తెలిసి రూ.100 కోట్లతో ఓట్లను కొనేందుకు సిద్ధమయ్యారు
- కరీంనగర్ ప్రజలారా.... ఈ రెండ్రోజులు బీజేపీకి సమయమివ్వండి
- కాంగ్రెస్, ఎంఐఎంలకు ఒక్క సీటు కూడా రానీయకుండా చిత్తు చేయండి
- కరీంనగర్ కు రక్షణ కవచంగా మారుతా
- నిర్లక్ష్యం చేస్తే...కరీంనగర్ సర్వనాశనమయ్యే ప్రమాదం
- ఒక్కొక్కరు ఒక్కో బస్తీని దత్తత తీసుకుని గంప గుత్త ఓట్లను బీజేపీకి వేయించండి
- మేయర్ పీఠాన్ని బీజేపీకి అప్పగించి కరీంనగర్ ను అభివృద్ధి చేసేందుకు, నిధులు తెచ్చేందుకు అవకాశమివ్వండి
- కరీంనగర్ లో 'విజయ సంకల్ప ర్యాలీ"లో కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు
- 50 వేల మందితో కాషాయ కార్యకర్తలతో కదం తొక్కిన 'విజయ సంకల్ప ర్యాలీ"
- జన సంద్రమైన కరీంనగర్



**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కరీంనగర్ లో కబడ్డీ ఆట మొదలైందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఇండియా పేరుతో బీజేపీ, పాకిస్తాన్ పేరుతో కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు కలిసి కబడ్డీ ఆటను ప్రారంభించాయన్నారు. కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీకి 50 సీట్లు ఖాయమని తేలడంతో కబడ్డీ కప్ బీజేపీ గెలుచుకోవడం తథ్యమని తేలడంతో కాంగ్రెస్, ఎంఐఎం మధ్య రూ.100 కోట్ల డీల్ (మ్యాచ్ ఫిక్సింగ్) కుదిరిందని సంచలన వ్యాఖ్యలు చేశారు.

మిగతా 2 లో

# స్వదేశానికి బయలుదేరిన ప్రధాని మోడీ

**హైదరాబాద్ : ఫిబ్రవరి-08 నేషనలిస్ట్ వాయిస్**

మలేసియాలో రెండు రోజుల పర్యటనను ముగించుకొని ప్రధాని మోడీ భారత్‌కు బయలుదేరారు. ఈ విషయాన్ని విదేశాంగ శాఖ 'ఎక్స్' వేదికగా వెల్లడించింది. "మలేసియాలో ప్రధాని మోడీ పర్యటన విజయ వంతమైంది. ఆ దేశం మోడీకి ఘన స్వాగతం పలికి ప్రత్యేక ఆతిథ్యాన్ని అందించింది. ఇరు దేశాల మధ్య సంబంధాలు మరింత బలోపేతంగా మారాయి" అని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ పేర్కొన్నారు. కాగా, ప్రధాని అన్వర్ ఇబ్రహీంతో అద్భుతమైన సమావేశం జరిగిందని మోడీ 'ఎక్స్'వేదికగా కొనియాడారు. తమ స్నేహపూర్వక బంధాన్ని పొరుగుదేశాలు ఎప్పటికీ ఆస్వాదిస్తాయన్నారు. వాణిజ్యం, రక్షణ సహా పలు సెక్టార్‌లో సహకారం అందించుకోవాలని ఇరుదేశాలు బలంగా నిశ్చయించుకున్నాయని తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోడీ సీఈఓ ఫోరమ్‌తో భేటీ అయ్యారు. ఈ భేటీ ఇరు దేశాల మధ్య వాణిజ్య పెట్టుబడులకు కొత్త పుంతలు తొక్కనుందని మోడీ తెలిపారు. రక్షణ,



జాతీయ భద్రత, సెమీకండక్టర్లు, వాణిజ్యం, ఏఐ, వృత్తి విద్య, ఐటీ, డిజిటల్ టెక్నాలజీ సహా మరిన్ని అంశాలపై ఇరు దేశ నాయకులు పలు చర్చలు జరిపారు.

# ప్రజా ప్రభుత్వానికి ఓటెయ్యండి




# కొచ్చిన్ క్యాన్సర్ రీసెర్చ్ సెంటర్‌ను ప్రారంభించనున్న సీఎం పినరయి విజయన్

**హైదరాబాద్ : ఫిబ్రవరి-08 నేషనలిస్ట్ వాయిస్**

ప్రపంచస్థాయి సౌకర్యాలతో నిర్మితమైన కొచ్చిన్ క్యాన్సర్ రీసెర్చ్ సెంటర్ (సిసిఆర్‌సి)ను కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ప్రారంభించనున్నారు. సోమవారం మధ్యాహ్నం 3.00గంటలకు కలమస్సేరిలో ప్రారంభోత్సవ కార్యక్రమం జరగనుందని, ఈ కార్యక్రమానికి ఆరోగ్యమంత్రి వీణాజార్జ్, పరిశ్రమల మంత్రి పి.రాజీవ్ హాజరవుతారని అధికారులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.






# ప్రజా ప్రభుత్వానికి బీఆర్ఎస్, బీజేపీది చీకటి ఒప్పందం

మిగతా 2 లో

- మోడీని చూసి ఓటు వేయాల్నా?
- దేశానికి ఏమీ చేయనోడు మున్సిపాలిటీల్లో ఏం చేస్తాడు?
- కాంగ్రెస్‌పై కుట్రలు చేస్తుండ్రు
- కేసీఆర్ చరిత్ర నేను మారిస్తే మారేది కాదు
- చేవెళ్ల రోడ్డు ప్రమాదాల పాపం కేసీఆర్, సబితాఇంద్రారెడ్డిదే..
- గోదావరి జలాలతో రంగారెడ్డి బీడ్లను తడుపుతాం
- వికారాబాద్ అంతర్జాతీయ పర్యాటక కేంద్రం కాబోతుంది
- పరిగి బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

# విరాట్ కోహ్లీ రికార్డు బ్రేక్ చేసిన సూర్యకుమార్ యాదవ్

**హైదరాబాద్:ఫిబ్రవరి-08 నేషనలిస్ట్ వాయిస్**

అంతర్జాతీయ టీ20ల్లో సూర్య కుమార్ యాదవ్ సరికొత్త రికార్డు నెలకొల్పారు. టీమ్ ఇండియా తరఫున అత్యధిక ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ నెగ్గిన ప్లేయర్‌గా నిలిచారు. నిన్న యూఎస్ఏతో జరిగిన మ్యాచులో ్రూబీ రావడంతో ఆయన ఖాతాలో అవార్డుల సంఖ్య 17కు చేరింది. ఆ తర్వాతి స్థానాల్లో విరాట్ కోహ్లీ(16), రోహిత్ శర్మ(14), అక్షర్ పటేల్(8) ఉన్నారు. ౨20× ఔజలో భారత్ తరఫున అత్యధిక్రూబీలు గెలిచిన జాబితాలో కోహ్లీ(8), సూర్య(4), యువరాజ్(3), అశ్విన్(3), రోహిత్(3) ఉన్నారు.



# కరీంనగర్ లో కాషాయ ప్రభంజనం

మొదటిపేజీ తరువాయి

ఆ డబ్బుతో ఓట్లను కొనుగోలు చేసి బీజేపీని ఓడించడమే లక్ష్యంగా పెట్టుకున్నారని ఆరోపించారు. కరీంనగర్ లోని మీడియా, సోషల్ మీడియాసహా యువకులంతా కుల, మతాలకు అతీతంగా ఒక్కటై కాంగ్రెస్, ఎంఐఎం చేస్తున్న కుట్రలను వివరించి బీజేపీని బంపర్ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈరోజు సాయంత్రం కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆధ్వర్యంలో కరీంనగర్ లో భారీ ఎత్తున "విజయ సంకల్ప ర్యాలీ" నిర్వహించారు. బీజేపీ తెలంగాణ ఇంఛార్జ్, మహారాష్ట్ర ఐటీ మంత్రి ఆశీష్ షెల్లార్, మాజీ ఎంపీ, సినీ నటి నవనీత్ కౌర్ ముఖ్య ఈ ర్యాలీకి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కరీంనగర్ కలెక్టరేట్ రెవిన్యూ గార్డెన్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీలో కనీవినీ ఎరగని రీతిలో వేలాది మంది కాషాయ పగిడీలు ధరించి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీలో అత్యధికంగా మహిళలు పాల్గొనడం, ర్యాలీలో ఆద్యంతం వారు ఉత్సాహంగా నడుస్తూ జై బీజేపీ, జై మోదీ, జైజై బండి సంజయ్ అంటూ చేసిన నినాదాలతో కరీంనగర్ కాషాయ సంద్రమైంది. కరీంనగర్ రెవిన్యూ గార్డెన్ నుండి ప్రతిమ మల్టిప్లెక్స్, వన్ టౌన్ పోలీస్ స్టేషన్, వెంకటేశ్వర టెంపుల్, అమరవీరుల స్థూపం, పోస్టాఫీస్ మీదుగా టవర్ సర్కిల్ దాకా నిర్వహించిన ఈ ర్యాలీ ఒక ప్రభంజనంగా మారింది. అనంతరం టవర్ సర్కిల్ వద్ద కాషాయ ప్రభంజనాన్ని ఉద్దేశించి బండి సంజయ్, నవనీత్ కౌర్ ప్రసంగించారు. బండి సంజయ్ చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు.... అభివృద్ధి నినాదంతో మేం ప్రజల వద్దకు పోతే కరీంనగర్ ఎన్నికలకు వెళితే ఏం జరుగుతోందో... ఏ విధంగా కాషాయ సంద్రమైందో చూస్తున్నారు కదా... కరీంనగర్ కార్పొరేషన్ లో బీజేపీ 50 సీట్లు గెలిచి మేయర్ పీఠాన్ని కైవసం చేసుకోబోతోందని సర్వేలన్నీ తేల్చడంతో కాంగ్రెస్, ఎంఐఎం నేతల వెన్నులో వణుకు మొదలైంది.అందుకే ఒవైసీ నిన్న రాత్రి కరీంనగర్ కు వచ్చి ఎంఐఎం గేర్ మారుస్తుందని మాట్లాడుతున్నడు. అరే ఒవైసీ.. కరీంనగర్ లో ఆల్రెడీ కబడ్డీ ఆట మొదలెట్టినం బేటా.. మా కరినగర ప్రజలంతా... బీజేపీ .. బీజేపి అనే కూత కూస్తున్నారు. బైరి కొస్తున్నారు. ఆ కూత పాత బస్తీదాక వినపడే సరికి భయపడి నువ్వు కరీంనగర్ కి ఉరికొచ్చినవ్ బిడ్డా.. నీకు నీ చెయ్యి పట్టుకుని నడిపిస్తున్న కాంగ్రెస్. . పార్టీకి, కరీంనగర్ లో బండి సంజయ్ కార్పొరేషన్ లో ఆడుతున్న కబడ్డీ ఆట గుర్తొచ్చి.. ఒకరి వెనుక ఇంకొకరు ఇక్కడికి ఉరికొచ్చిండ్రు.. కదా..! కరీంనగర్లో బీజేపి ఆడుతున్న కబడ్డీ ఆటకు నీ చోటా బాయి రేవంత్ రెడ్డి ఈడకు రాలేక చొప్పదండి నుండే పారిపోయి నిన్ను పంపిండా? ఈ కబడ్డీ ఆటలో ఇండియా టీం పక్షాన బీజేపీ ఆడుతుంటే... పాకిస్తాన్ టీం పక్షాన కాంగ్రెస్, ఎంఐఎం కలిసి ఆడుతున్నయ్. బీజేపీ టీంను ఓడించేందుకు నిన్న రాత్రి కాంగ్రెస్, ఎంఐఎం నేతలు రహస్యంగా సమావేశమై రూ.100 కోట్ల (డీల్) మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకున్నరు. రూ.100 కోట్లు ఖర్చు పెట్టి అయినా సరే ఓట్లు కొనుగోలు చేసి బీజేపీని ఓడించాలని కుట్రకు ప్లాన్ చేశారు. వాళ్లు ఎన్ని కుట్రలు చేసిన ఈనెల 11న జరిగే ఫైనల్ లో బీజేపీ టీం కబడ్డీ కప్ గెలుచుకోవడం తథ్యం. బండి సంజయ్ కు, బిజెపి వాళ్లు వాళ్ల భార్యల కంటే నన్నే ఎక్కువ ఇష్టపడతారని ఒవైసీ మాట్లాడుతున్నడు. అరే ఓవైసీ... నీకు తెలుసా? బీజేపీ నేతలకు కుటుంబం కంటే.. దేశం, ధర్మమే ముఖ్యం.. దుష్ట శిక్షణ కోసం కొన్నిసార్లు ఇంటిని కూడా మర్చిపోతం. రామాయణం లో రాముడికి ఎప్పుడు రావణుడే గుర్తొచ్చాడు కదా.. మహాభారతం లో పాండవులకు కౌరవులే గుర్తొచ్చారు కదా. ఈ బండి సంజయ్ కు కూడా ఒవైసీనే గుర్తుకొస్తున్నడు. రామాయణం, మహాభారతంలో రావణుడు, కౌరవులకు ఏం గతి పట్టిందో ఎంఐఎంకు కూడా అదే గతి పట్టించేదాకా విశ్రమించే ప్రసక్తే లేదు.





నా కరీంనగర్ ప్రజలారా... ఈ కరీంనగర్ కు రక్షణ కవచంగా నేనుంటా. మీ జెండాలను పక్కన పెట్టండి. అందరూ ఒక్కటై ఆ రెండు పార్టీలకు బుద్ధి చెప్పండి. ట్రిపుల్ తలాఖ్ రద్దుతో ముస్లిం మహిళల జీవితాల్లో వెలుగు నింపుతోంది మోదీ ప్రభుత్వం. ముస్లిం మహిళలు సైతం ఎంఐఎంను ఛీ కొట్టి బీజేపీవైపు నడుస్తుంటే... ఓర్వలేక ఎంఐఎం నేతలు కాంగ్రెస్ తో కలిసి బీజేపీని దెబ్బ తీసేందుకు కుట్ర చేస్తున్నాయి. కరీంనగర్ కార్పొరేషన్, టవర్ సర్కిల్ మీద పొరపాటున మజ్లిస్ పచ్చ జెండా ఉంటే ఎట్లుంటదో ఆలోచించండి. అదే సమయంలో ఈ కార్పొరేషన్, టవర్ సర్కిల్ పై కాషాయ జెండా రెపరెపలాడుతుంటే ఎంతటి కనువిందు చేస్తుందో ఆలోచించాలని కోరుతున్నా. మున్సిపల్ ఎన్నికలకు ఇంకా ఉన్నది రెండ్రోజులే. మీడియా, సోషల్ మీడియా కార్యకర్తలతోపాటు యువకులంతా ఈ రెండ్రోజుల సమయం మాకు ఇవ్వండి. రాజకీయాలకు అతీతంగా బీజేపీని గెలిపించండి. ఈ కరీంనగర్ కు రక్షణ కవచంగా నేను ఉంటా. వాడవాడలా, బూత్ బూత్ లో తిరిగి ప్రతి ఒక్కరినీ కలిసి కాంగ్రెస్, ఎంఐఎం కుట్రలను, మతం పేరుతో మారణ హోమం సృష్టించడానికి జరుగుతున్న కుట్రలను వివరించండి. బీజేపీని గెలిపించండి. కరీంనగర్ లో కాంగ్రెస్, ఎంఐఎం కలిసి వచ్చినా, కుట్రలు చేసినా ఒక్క సీటు కూడా గెలవలేకపోయిందని నిరూపించండి. నరేంద్రమోదీ ఎదుట గల్లా ఎగరేసి చెప్పుకునే అవకాశం ఇవ్వండి. కులాలు, వర్గాలు, వర్ణాల, డివిజన్ల పేరుతో విడిపోతే పచ్చ పార్టీ గెలిస్తే కరీంనగర్ పరిస్థితి ఎట్లుంటదో ఒక్కసారి ఆలోచించండి. ఈ నెల 11 న జరిగే పోలింగ్ నాడు దేశాన్ని, ధర్మాన్ని, మన హిందూ సమాజాన్ని గుర్తు చేసుకుని కమలం పువ్వు గుర్తుకు ఓటేయాలని కోరుతున్నా..

# పార్టీ ఫిరాయింపుల పై న్యాయం ఎక్కడ - దొగ్గలి శ్రీధర్

కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్



మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో రాత్రి రాత్రికే పార్టీలు మారిన వారికి టికెట్లు కేటాయిస్తూ గతంలో ఉన్న పార్టీకి సభ్యత్వానికి రాజీనామా చేయకుండానే రాజకీయ పార్టీలు టికెట్లు కేటాయిస్తున్నారు , పార్టీలో సభ్యత్వం లేని వారికి వారి భార్యలకు కూడా టికెట్ కేటాయిస్తున్నారు. కనీస విలువలు పాటించకుండానే టికెట్లు కేటాయిస్తున్నారు ఎమ్మెల్యేలు పార్టీలు మారిన వారిని పార్టీ ఫిరాయింపుల పేరిట విచారణ ఎదుర్కొంటున్నారు కానీ కార్పొరేషన్ ఎన్నికలలో సభ్యత్వం పొందకుండానే రాజకీయ పార్టీలు తమ పబ్బం కడుక్కోవడానికి అడ్డ అడ్డదారులు తొక్కుతున్నారు వీటన్నింటిని ఎలక్షన్ కమిషన్ గమనించాలి ఇలాంటి వారికి తగిన రీతిలో ఎలక్షన్ కమిషన్ బుద్ధి చెప్పాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ ప్రజలను కోరుతున్నాం జెండాలు మోసే వారికి టికెట్లు ఇవ్వకుండా పార్టీలు మారిన వారికి టికెట్ ఇస్తూ జెండాలు మోసే వారికి అన్యాయం చేస్తున్నారు ఇలాంటి రాజకీయ పార్టీలకు తగిన రీతిలో బుద్ధి చెప్పాలని ప్రజలను కోరుతున్నాం

# వైశ్య భవన్ లో జిల్లా ఆవోప సభ్యులకు సన్మానం

కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్

ఇటీవల వైశ్య హాస్టల్, ముషీరాబాద్ కు జాయింట్ సెక్రటరీ గా ఎన్నికైన జిల్లా ఆవోప అధ్యక్షుడు కొమురవెల్లి వెంకటేశం కు, కరెంట్ డిపార్ట్మెంట్లో ఎఎఓ గా ప్రమోషన్ పొందిన కొండూరి శ్రీనివాస్ ను కరీంనగర్ జిల్లా ఆర్య వైశ్య అఫిషియల్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఆధ్వర్యం లో శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఆదివారం స్థానిక వైశ్య భవనం లో కరీంనగర్ జిల్లా ఆవోప జిల్లా సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా రాష్ట్ర ఆవోప సలహాదారుడు గంజి స్వరాజ్ బాబు హాజరైనారు.

ఈ సందర్భంగా స్వరాజ్ బాబు మాట్లాడుతూ సన్మానం పొందిన వాళ్ళు భవిష్యత్ లో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆశిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆవోప ప్రధాన కార్యదర్శి ఐత ఈశ్వర్ ప్రసాద్, కోశాధికారి కట్కూరి సుధాకర్, టౌన్ అధ్యక్షుడు నలుమచు సుదర్శనం, జిల్లా ఉపాధ్యక్షులు టి దశరథం, కొత్త ప్రకాశ్, పబ్బ అరుణ, రవీందర్, కార్యవర్గ సభ్యులు బి లక్ష్మీనారాయణ, యన్ మునిందర్ , ఎల్ చంద్ర శేఖర్, బండ శివ కుమార్, సిహెచ్ భూపతి, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్, బీజేపీది చీకటి ఒప్పందం

మొదటిపేజీ తరువాయి

రంగారెడ్డి ఫిబ్రవరి-08 నేషనలిస్ట్ వాయిస్

'మోడీని చూసి స్థానిక ఎన్నికల్లో ఓటు వేయాలని బీజేపీ నాయకులు చెబుతుండ్రు.. 12 ఏండ్లుగా దేశానికే ఏమీ చేయనోడు.. ఇక మున్సిపాలిటీలకు వచ్చి ఏమీ చేస్తాడు.. బీఆర్ఎస్, బీజేపీది చీకటి ఒప్పందం.. ఇద్దరూ కలిసి కాంగ్రెస్‌పై కుట్రలు చేస్తుండ్రు.." అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. 'పెండ్లి పెద్దను చూసి పిల్లనిస్తే.. పిల్లగాడు పనికి రాకపోతే ఏం చేయాలి' అంటూ ఎద్దేవా చేశారు. మోడీని చూసి ఓటేస్తే, గల్లీ బీజేపీ నేతలు పని చేయకపోతే, మోడీని అడగలేం కదా అని అన్నారు. వికారాబాద్ జిల్లా పరిగిలో శనివారం బహిరంగ సభలో సీఎం ప్రసంగించారు. రూ.38 వేల కోట్లతో ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుకు నాటి సీఎం రాజశేఖర్‌రెడ్డి పూనుకున్నారని గుర్తు చేశారు. కేసీఆర్ సీఎం అయ్యాక రంగారెడ్డి జిల్లా ప్రాజెక్టులను నిర్వీర్యం చేశారని విమర్శించారు. తెలంగాణ ఉద్యమ నాయకుడని చెప్పుకునే కేసీఆర్, రంగారెడ్డి జిల్లాకు గోదావరి జలాలను ఎందుకు అడ్డుకున్నారని ప్రశ్నించారు.రంగారెడ్డి జిల్లా నాయకురాలు అని చెప్పుకుంటున్న సబితమ్మ కేసీఆర్‌ను ఎందుకు అడగలేదని అన్నారు. లక్ష్మీదేవిపల్లిలో రిజర్వాయర్‌కు సంబంధించి భూసేకరణ త్వరలోనే పూర్తి చేస్తామని, నిర్మాణానికి ప్రణాళికలు పూర్తి చేస్తామని తెలిపారు. గోదావరి జలాలను తీసుకొచ్చి తాండూరు, పరిగి, వికారాబాద్, చేవేళ్లను సస్యశ్యామలం చేస్తామని హామీ ఇచ్చారు. తాండూర్‌కు అండర్ గ్రౌండ్ డ్రయినేజీ, పరిగి, వికారాబాద్ మున్సిపాలిటీలను అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. త్వరలో 'రీజినల్ రింగ్ రోడ్డు, రేడియల్ రోడ్లు రాబోతున్నాయి. కేసీఆర్ పదేండ్లు అధికారంలో ఉండి అప్పా జంక్షన్ నుంచి మన్నెగూడ రోడ్డు వేయలేకపోయారు. రోడ్డు ప్రమాదాల్లో ఎంతో మంది చనిపోయారు. ఈ పాపం కేసీఆర్, సబితాఇంద్రారెడ్డిలదే..' అని సీఎం ఆరోపించారు. వికారాబాద్ ప్రపంచ స్థాయిలో పర్యాటక కేంద్రంగా మారబోతుందన్నారు.'రాబోయే ఎనిమిదేండ్లు ఇందిరమ్మ రాజ్యమే కొనసాగుతుంది.. రాసిపెట్టుకొండ్రి..' అని అన్నారు. కేసీఆర్‌కు నోటీసులు ఇస్తే పెద్ద రాద్ధాంతం చేస్తున్నారని, ట్యాంపింగ్ లాంటి చిల్లర పనులకు నోటీసులు ఇవ్వకపోతే ఏమి చేస్తారని ప్రశ్నించారు. కేసీఆర్ చరిత్ర తాను మార్చితే మారేది కాదన్నారు. 'దొంగ పాస్ పోర్టు, దొంగనోట్లు, దళితులను దగా చేసిన చరిత్ర ఆయనదని, తెలంగాణ చరిత్ర ఉన్నంత కాలం పాపాల భైరవుడి చరిత్ర చెరిగిపోదని' కేసీఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. రూ.లక్ష కోట్లు పెట్టి కాళేశ్వరం కట్టి ప్రజాధనం వృథా చేశారని, గోదావరి జలాల ముసుగులో వేల కోట్లు కొల్లగొట్టి ఫామ్‌హౌస్‌లు కట్టుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్‌ను ఓడించేందుకు బీజేపీ, బీఆర్ఎస్ చీకటి ఒప్పందం చేసుకున్నాయని విమర్శించారు.

కేసీఆర్ దళితులను మోసం చేస్తే.. దళితుడైన గడ్డం ప్రసాద్‌ను కాంగ్రెస్ స్పీకర్‌ను చేసిందన్నారు. మూసీని ప్రక్షాళన చేస్తామంటే బీఆర్ఎస్, బీజేపీ అడ్డుకుంటున్నాయన్నారు. వరదలు వచ్చినప్పుడు మూసీ సమీపంలోని ఇండ్లకు వెళ్లాలని బీజేపీ నేతలను కోరానని, వరదలు వచ్చినప్పుడు బీజేపీ నేతలు వెళ్లి ఉంటే మూసీలో కొట్టుకుపోయి కృష్ణానదిలో తేలేవాళ్లని అన్నారు. అనంతరం మహిళలకు రూ.567,69,00,000 స్త్రీ నిధి రుణాలను సీఎం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, శాసన మండలి చీఫ్‌విప్ మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు టి.రామ్మోహన్ రెడ్డి, బుయ్యని మనోహర్‌రెడ్డి, కాలే యాదయ్య, ప్రకాశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. సీపీఐ(ఎం), సీఐటీయూ నాయకుల అక్రమ అరెస్ట్ వికారాబాద్ జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన నేపథ్యంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆర్.మహిపాల్, జిల్లా కమిటీ సభ్యులు, సీఐటీయూ నాయకులు, ఆశ, అంగన్‌వాడీ నాయకులను శుక్రవారం అర్ధరాత్రి నుంచి ఇండ్ల వద్ద పోలీసులు అక్రమ అరెస్టులు చేశారు. అరెస్టు అయిన వారిలో జిల్లా కమిటీ సభ్యులు సుదర్శన్, సతీష్, కుమార్, పార్టీ అభ్యర్థి శోభారాణి తదితరులు ఉన్నారు.

# 2,3 వార్డులలో అఖండ విజయం వైపు దూసుకుపోతున్న కారు

## ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి ఎన్నికల ఇంచార్జ్ వెంకటేశ్వర్ రెడ్డి

## మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి

కొల్లాపూర్ నియోజక వర్గం నేషనలిస్ట్ వాయిస్

కొల్లాపూర్ మున్సిపాలిటీ 2,3 వార్డులో ప్రచారం నిర్వహించి కుమ్మరి పద్మ , బండారి వెంకట రమణమ్మ కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరిన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, ఎన్నికల ఇంచార్జ్ వెంకటేశ్వర రెడ్డి విస్తృత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చుక్కాయిపల్లి ని అభివృద్ధి చేశాం. అభివృద్ధిని చూసి ఓటు వేయండి. ఎన్నో ఏండ్లు రైతులు మా ఆడపడుచులు పడుతున్న ఇబ్బందులను చూసి 40 లక్షలతో చాకలి మడుగు పై బ్రిడ్జి నిర్మాణం చేశాం. కోటి రూపాయలతో వైకుంఠధామం నిర్మించాం. వార్డులో మంచి నీటి బోరు మరియు సిసి రోడ్లు డ్రైనేజీ ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేశాం. రెండేళ్లు కరోనాతో ఇబ్బంది పడిన మూడేళ్లలో మీ వార్డుల ఇన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేశాం. ఇన్నేళ్లు అధికారంలో ఉన్న మంత్రి ఏమి అభివృద్ధి పనులు చేశారని నిలదీయాలన్నారు. తులం బంగారు ఏమైంది అని అడిగితే - సైకిల్ తొక్కండి అంటున్నాడు. మా ఆడ బిడ్డలకు 2500 ఏమైంది అని అడిగితే --మీరు సీరియల్ చూడడం మానేయండి. కొల్లాపూర్ పట్టణంలో నేను అభివృద్ధి పనులు చేశాను అభివృద్ధిని చూసి ఓటు వేయండి అని అడిగే స్థితిలో లేని కాంగ్రెస్ నాయకులు. సొంత ఖర్చులతో ఈదమ్మ తల్లి గుడి నిర్మాణం చేశాం, ఖాదర్ భాషా దర్గా దగ్గర షెడ్డు నిర్మాణం, ఈద్గా వెడల్పు చేసాం, కొల్లాపూర్ నుండి ఖాదర్ భాషా దర్గా వరకు సిసి రోడ్డు నిర్మించాం. పట్టణ కేంద్రంలో డివైడర్ సెంట్రల్ లైటింగ్ నిర్మించి పట్టణం సుందరంగా తీర్చిదిద్దాం. మేము అభివృద్ధి చేశాం అభివృద్ధి చేసిన వారికే ఓటు వేయండి. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, ఎన్నికల ఇన్చార్జి వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి, తాలూకా ప్రజా ప్రతినిధులు, మండల ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.









మొదటిపేజీ తరువాయి

# ప్రజా ప్రభుత్వానికి ఓటెయ్యండి

## మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

భీంగల్ ఫిబ్రవరి-08 నేషనలిస్ట్ వాయిస్

ప్రజా ప్రభుత్వానికి ఓటెయ్యాలని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి కోరారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా శనివారం నిజామాబాద్ జిల్లాలోని భీంగల్ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పురపాలక సంఘం ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ క్లిన్ స్వీప్ చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రైతులు పండించిన సన్నరకం ధాన్యానికి ప్రభుత్వం రూ.500 బోనస్ ఇచ్చిందని, గత ప్రభుత్వ హయాంలోకంటే వరి ధాన్యం సాగు పెరిగిందని తెలిపారు.

అర్హులైన వారందరికీ తెల్లరేషన్ కార్డులు మంజూరు చేయడంతో ప్రజలందరూ కాంగ్రెస్ వైపే చూస్తున్నారని అన్నారు. ఆర్టీసీలో ఉచిత బస్ ప్రయాణంతో మహిళలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని వివరించారు. ఢిల్లీ నుంచి గల్లీ వరకు ముస్లిం, మైనారిటీలకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలబడిందని గుర్తు చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నగేష్ రెడ్డి, బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ముత్యాల సునీల్ కుమార్, కార్పొరేషన్ చైర్మెన్‌లు ఈరవత్రి అనిల్ కుమార్, మానాల మోహన్ రెడ్డి, సుంకేట అన్వేష్‌రెడ్డి, అధికార ప్రతినిధి బాస వేణుగోపాల్ యాదవ్ పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

# కొచ్చిన్ క్యాన్సర్ రీసెర్చ్ సెంటర్‌ను ప్రారంభించనున్న సీఎం పినరయి విజయన్

సిసిఆర్‌సితో అత్యుత్తమ క్యాన్సర్ చికిత్స కేరళ ప్రజలకు అందుబాటులోకి రానుంది. రూ.449 కోట్ల వ్యయంతో నిర్మితమవుతున్న సిసిఆర్‌సి కేరళలో క్యాన్సర్ సంరక్షణకు అదనపు కేంద్రంగా నిలవనుంది. ఇప్పటికే ప్రభుత్వ రంగంలో రెండు ప్రధాన క్యాన్సర్ సంరక్షణ సంస్థలైన తిరువనంతపురంలోని ఆర్‌సిసి, తలస్సేరిలోని ఎంసిసిలు సేవలను అందిస్తున్నాయి. సిసిఆర్‌సి అధునాతన మరియు అధిక నాణ్యత గల క్యాన్సర్ సంరక్షణను అందిస్తుంది. ఇది కేరళ రాష్ట్రంలో అత్యుత్తమ క్యాన్సర్ చికిత్స మరియు పరిశోధనల్లో మైలురాయిగా నిలవనుంది. కలమస్సేరి మెడికల్ కాలేజీ క్యాంపస్‌లో 12.63 ఎకరాల్లో సిసిఆర్‌సిని అభివృద్ధి చేసినట్లు అధికారులు తెలిపారు. 12 ఆపరేషన్ థియేటర్‌లతో పాటు భవిష్యత్ రోబోటిక్ సర్జికల్ విధానాల కోసం ప్రత్యేకంగా మరో ఆపరేషన్ థియేటర్‌ను నిర్మించామని అన్నారు. సిసిఆర్‌సి క్యాన్సర్ పరిశోధనలకు కూడా ప్రాధాన్యత నివ్వనుందని, స్కానింగ్, ఎక్స్‌రే, రేడియేషన్ థెరపి మరియు ఇతర కీలక సేవలను ఎఐ సాంకేతికతతో అనుసంధానించబడినట్లు చెప్పారు. అలాగే ఇడిజిఇ సర్టిఫికేషన్ పొందిన మొట్టమొదటి ఆస్పత్రి ఇదే కానుందని అన్నారు. సిసిఆర్‌సికి సౌరశక్తితో విద్యుత్‌ను అందిస్తుండటంతో, 25శాతం కర్బన ఉద్గారాల విడుదలతో పర్యావరణ హితంగా నిలవనుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా 2050 నాటికి కర్బన ఉద్గారాల విడుదలను జీరో స్థాయికి చేరాల్చులని భావిస్తున్నట్లు తెలిపారు.

# నాయకుడు పారిపోతాడా!

పార్లమెంట్ అనేది చట్టాలను చేసే సభ మాత్రమే కాదు. అది ప్రజల అభిప్రాయాలు ప్రతిధ్వనించే వేదిక. సభా మర్యాద, స్వేచ్ఛాయుత చర్చలు, భిన్నాభిప్రాయల గౌరవం, ఇవే ప్రజాస్వామ్యానికి పునాదులు. కానీ, ప్రస్తుత పార్లమెంట్ సమావేశాలు చూస్తే ఈ పునాదులన్నీ క్రమంగా కూల్చివేయబడుతున్నాయనే ఆందోళన కలుగుతోంది. గురువారం ఉభయసభల్లో జరిగిన పరిణామాలు కేంద్రప్రభుత్వ ఏకపక్ష ధోరణికి అద్దంపడుతున్నాయి. ప్రతిపక్షాలను అడ్డుకోవడం, చర్చలకు తావివ్వకపోవడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశాయి. ఇరుపార్టీలను పరిగణలోకి తీసుకోవాల్సిన సభాపతి పూర్తిగా అధికార పార్టీ అనుయాయునిగా వ్యవహరించారు. ప్రతిపక్ష నేతకు రెండు నిమిషాలైన మాట్లాడే అవకాశమివ్వాలని కోరినా పట్టించుకోలేదు. పైగా ప్రధానే మాట్లాడతారని ప్రకటించడం సభా సంప్రదాయాలను మంటగలిపాయి. ఇది తమ గొంతు నొక్కడమేనని ప్రతిపక్షాలు విమర్శించాయి. సభ నుంచి వాకౌట్ చేశాయి. ఎన్డీయే నిరంకుశ వైఖరికి ఇదొక పరాకాష్ట!

రాష్ట్రపతి ప్రసంగం ప్రభుత్వ విధానాల్ని పరిశీలించే రాజకీయపత్రం. దానిపై ప్రతిపక్షాలు ప్రశ్నించడం, విమర్శించడం ప్రజాస్వామ్యం. అయితే, ఆ ప్రశ్నలకు సమాధానాలు చెప్పాల్సిన మోడీ సభకు రాకుండా తప్పించుకోవడం పార్లమెంటును అవమానించడమే కాదు, ప్రజల ప్రశ్నల నుంచి తప్పించుకోవడమే. ప్రధాని లేకుండానే ధన్యవాద తీర్మానాన్ని ఆమోదించడం చూస్తే చర్చకు ప్రభుత్వం ఎంత భయపడుతుందో స్పష్టం. దీన్ని కప్పిపుచ్చే వైఖరి లోలోపలే నడవడం, దానికి సభాపతి సహకరించడం మరో విపరీతం! మహిళా ఎంపీల నుంచి ప్రధానికి ముప్పు వాటిల్లనుందనే పేరుతో ఆయన్ను సభకు రావద్దని స్వయంగా స్పీకర్ ఓం బిర్లా చెప్పడం అసహేతుకం. ఇది దిగజారిన ఆలోచనలకు రూపం. ప్రజలచేత ఎన్నుకోబడిన మహిళా ప్రతినిధులను దుండగులుగా చిత్రీకరించడం, స్త్రీ వ్యతిరేకతకూ, అప్రజాస్వామ్యానికి సంకేతం. సభాపతి చర్చ సజావుగా జరిగేలా చూడాలి. కానీ, అడ్డు తగలడం సభా మర్యాదనే కాదు, ప్రజల నమ్మకాన్నీ దెబ్బతీసే విధానం.

ఇకపోతే, సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌ను ఉద్దేశించి మోడీ కొన్ని కీలకమైన వ్యాఖ్యలు చేశారు. కేంద్రమంత్రి రవినీత్ సింగ్ బిట్టూను ద్రోహి అంటూ అవమానించారని ఆరోపించారు. ఇది సిక్కు మతానికే అవమానమన్నారు. ఇది మతాల మధ్య విద్వేషాన్ని నింపడమే. లౌకికతత్వాన్ని సమాధి చేసి హిందూత్వం మీద దేశాన్ని నిర్మించాలనుకునే వారు మతాల గురించి మాట్లాడటం హాస్యా స్పదం! అంతేకాదు, ఆదివాసీ మహిళ అయిన రాష్ట్రపతి, అత్యున్నత రాజ్యాంగ పరిరక్షకురాలిని ప్రతిపక్షం లోక్‌సభలో దారుణంగా అవమానించిందన్నారు. కొత్త పార్లమెంట్ భవనం ప్రారంభోత్సవానికి పిలవకుండా రాష్ట్రపతిని అవమానించింది మోడీ కాదా? ఇలాంటి నేతలు ఇప్పుడు మతాలు, అవమానాల గురించి మాట్లాడటం వింతలో వింత. గతంలోనూ, ఇప్పుడూ బీజేపీ వైఖరిలో రాష్ట్రపతి పదవిపై గౌరవం లోపించిన సంఘటనలనేకం. రాజ్యాంగబద్ధమైన పదవిని రాజకీయ అవసరాల కోసం ఉపయోగించడం, ఆమె ప్రసంగాన్ని సైతం చర్చకు రాకుండా చేయడం, రాజ్యాంగం పట్ల కేంద్రానికున్న నిర్లక్ష్యానికి నిదర్శనం. ప్రసంగాన్ని ప్రశ్నించడం ఒక అంశం, దాన్ని చర్చకే రాకుండా నిర్వీర్యం చేయడం బాధాకరం. చివరకు రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పకుండా పారిపోయిన ప్రధానిగా నిలిచారు.

రాజ్యసభలో పరిస్థితి మరీ దారుణం. సీపీఐ(ఎం) ఎంపీ జాన్ బ్రిటాస్ అడిగిన ప్రశ్నలు, కేంద్రం తప్పించుకుంటున్న తీరును బయటపెట్టాయి. కేరళకు నిధుల్లో పక్షపాతం, సామాజిక రంగాలకు కోతలు, ఫెడరల్ స్ఫూర్తి ఉల్లంఘనలు,అమెరికాకు దేశ ప్రజల ప్రయోజనాలను తాకట్టు పెట్టడంలాంటి ప్రశ్నలు ప్రభుత్వానికి అసహనాన్ని కలిగిస్తున్నాయి. అందుకే సమాధానాలివ్వకుండా ప్రశ్నించే గొంతునే అడ్డుకోవాలని చూస్తోంది. మైకులు ఆపేయడం, మధ్యలో మాటలు కట్ చేయడం, సభను తొందరగా వాయిదా వేయడం, ఇవన్నీ కూడా చర్చను అణిచివేయడానికి చేసిన చర్యలు. ప్రతిపక్షం మాట్లాకుండా ఉండాలని చూడటం ఒక ఎత్తుగడే కావచ్చు, కానీ ప్రశ్నలేని పాలన ప్రజాస్వామ్యం కాదు, అది ఏకచత్రాధిపత్యానికి ప్రతిబింబం. ఇది ఎంతోకాలం మనజాలదు. భిన్నాభిప్రాయాలను గౌరవించడం ప్రజాస్వామ్య బలం. కానీ, ఆ భిన్న స్వరాలను అణిచివేస్తే, పార్లమెంట్‌లోనే చర్చలు లేకపోతే ప్రజల సమస్యలకు పరిష్కారాలు ఎక్కడ దొరుకుతాయి? ప్రజాస్వామ్యం బతకాలంటే ప్రశ్న ఉండాలి, దానికి జవాబు కూడా ఉండాలి. అదే ప్రజాస్వామ్యం. లేదంటే అది రాచరికమే అవుతుంది. చివరకు పార్లమెంట్ ప్రజల గొంతుక వినిపించే వేదికగా ఉండాలా? అధికార పార్టీ ఆదేశాల సభగా మారాలా అన్నది నేడు దేశం ముందున్న మౌలిక ప్రశ్న.

# ఇస్నాపూర్ మున్సిపాలిటీ చిట్కూల్ 4వ వార్డులో బీఆర్ఎస్ సమావేశం - హరీష్ రావు ప్రజలకు పిలుపు

**పటాన్చెరు/ నేషనలిస్ట్ వాయిస్**

ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చిట్కూల్ నాల్గవ వార్డులో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి చిట్కూల్ 4వ వార్డు సభ్యులు శ్రీ గొల్ల శ్రీశైలం యాదవ్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి శ్రీ హరీష్ రావు హాజరయ్యారు.

**హరీష్ రావు పిలుపు: శ్రీశైలం యాదవ్‌ను గెలిపించాలి**

ఈ సందర్భంగా శ్రీ హరీష్ రావు మాట్లాడుతూ, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో చిట్కూల్ నాల్గవ వార్డు నుంచి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి శ్రీ గొల్ల శ్రీశైలం యాదవ్‌గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను, పార్టీ కార్యకర్తలను కోరారు. బీఆర్ఎస్ పార్టీ అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లి, పార్టీ విజయానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

**చిట్కూల్ అభివృద్ధికి శ్రీశైలం సేవలు ప్రజలు గుర్తుంచుకోవాలి**

అలాగే చిట్కూల్ నాల్గవ వార్డు అభివృద్ధికి శ్రీ గొల్ల శ్రీశైలం యాదవ్ చేస్తున్న సేవలను ప్రజలు గుర్తించి మద్దతు ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు.

**భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు**

ఈ సమావేశంలో గడీల శ్రీకాంత్ గౌడ్, తెల్లాపూర్ మాజీ చైర్మన్ సోమిరెడ్డి, ఎర్రలో శ్రీనివాస్, గూడెం మధుసూదన్ రెడ్డి, ఉపసర్పంచ్ విష్ణు వర్ధన్ రెడ్డి, మాజీ వార్డు నెంబర్ తలారి ఆంజనేయులు, మాజీ సర్పంచ్ చిన్న రాములు, ఉద్యమకారుడు గుండారపు సంపత్‌గారు తదితర నాయకులు పాల్గొన్నారు. అంతేకాకుండా భారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు హాజరై సమావేశాన్ని విజయవంతం చేశారు.





# బీఆర్ఎస్ అభ్యర్థులకు డిపాజిట్ కూడా దక్కదు

## - ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు మండలం ఫిబ్రవరి 08**

బీఆర్ఎస్‌లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు డిపాజిట్ కూడా దక్కదని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం స్పష్టం చేశారు.మునుగోడు మాజీ శాసనసభ్యులు పల్లా వెంకటరెడ్డి తో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. ఆదివారం నల్గొండ జిల్లా చండూరు మున్సిపాలిటీ 4వ వార్డులో కాంగ్రెస్ మద్దతుతో సీపీఐ అభ్యర్థిగా పోటీ చేస్తున్న జెల్ల దనమ్మ శీను ఇంటింటి ప్రచారంలో పాల్గొని ఎమ్మెల్సీ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు అందుతున్న వివిధ సంక్షేమ పథకాల గురించి వివరించారు.గత ప్రభుత్వ హయాంలో ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, డబుల్ బెడ్‌రూం ఇళ్లను కేటాయించలేదని తీవ్ర విమర్శలు గుప్పించారు. చండూరులో కాంగ్రెస్‌సీపీఐ కలిసి పోటీ చేస్తున్నందున, ప్రజలు ఇకనైనా ఆలోచించి అన్ని వార్డుల్లో తమ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించి, చైర్‌పర్సన్ పీఠం కాంగ్రెస్‌కు దక్కేలా తమకే ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో సీపీఐ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# మాదిగ జాగృతి మండల కమిటీ ఏర్పాటు

**నేషనలిస్ట్ వాయిస్ (ధర్పల్లి)**

డాక్టర్ విశారదన్ మహారాజ్ ఆదేశాల మేరకు మాదిగ జాగృతి సంఘం మండల కమిటీ ఏర్పాటు చేసినట్లు జాగృతి సమన్వయకర్త మహిపాల్ మహారాజ్ ఒక ప్రకటనలో తెలిపారు మండల కమిటీ అధ్యక్షునిగా పెద్ది దకా కిషన్ ఉపాధ్యక్షునిగా నగేష్ ప్రధాన కార్యదర్శిగా సాయిలు కార్యదర్శిగా వానిష్ కోశాధికారిగా గోపి మహారాజ్ లు ఎంపికయ్యారు సభ్యులుగా బాలయ్య అశోక్ దిలీప్ శంకర్ రాజేశ్వర్ సుభాష్ గంగాధర్ కిషన్ సాయి నర్సయ్య మహారాజ్ లు ఎంపికయ్యారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వీజీూ రాష్ట్ర డైరెక్టర్స్ నాగేశ్వరరావు సంతోష్ బాగేంద్ర వీజీూ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ మహారాజ్ లు పాల్గొన్నారు



# సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల్లో 39 వార్డుల్లో బీజేపీ అభ్యర్థులను మున్సిపల్ ఎన్నికల్లో గెలిపించండి బీజేపీ తోనే అభివృద్ధి సాధ్యం

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 8**

రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణం లో బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి పాత్రికేయులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దగ్గర డబ్బులు లేవు ఆయనే స్వయంగా రేవంత్ రెడ్డి చేబుతున్నాడు,ఇక నిధులు ఎక్కడి నుండి తెస్తాడు ప్రజలు ఆలోచించలే ఇక బిఆర్ఎస్ గత 10సంవత్సరాలు పాలించిది ఎక్కడ అభివృద్ధి చేయలేదు, పైగా సిరిసిల్ల లో గత 3రోజులు గా తిరుగుతూ నేను దత్తత తీసుకోని అభివృద్ధి చేస్తా అంటుండు అప్పుడు మున్సిపల్ మంత్రి గా కేటీర్ ఉండే అప్పుడు తెల్వదా అయినా ప్రజలు ఎవరు కేటీర్ ను నమ్మే పరిస్థితి లో లేరు, అందుకు నిదర్శనం అయన తిరిగిన వార్డులలో స్వయంగా వ్యతిరేకత చూపెట్టారు, అందుకే బీజేపీ కి ఓటేసి గెలిపిస్తే కేంద్ర నిధులతో అభివృద్ధి చేస్తాం ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వ నిధులతో నే అభివృద్ధి నడుస్తుంది,, వాడ వాడల బోర్లు మరియు బోరు పైపులు ఇంటిఇంటికి పెట్టడం జరిగింది, సిరిసిల్ల లో బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తే రూపురేఖలు మారుతాయి అన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి తదితరులు పాల్గొన్నారు.




# విజయం వైపు దూసుకుపోతున్న బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి

## 4వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పేపర్ ఖాదర్ బాషా

## 4వ వార్డ్ ఇంచార్జి కారంగి బ్రహ్మయ్య

**కొల్లాపూర్ నియోజక వర్గం నేషనలిస్ట్ వాయిస్**

కొల్లాపూర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా బిఆర్ఎస్ పార్టీ తరపున మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి బలపరిచిన 4వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పేపర్ ఖాదర్ పాషా. 4వ వార్డులోని ఇంటింటి ప్రచారంలో ప్రజల నుంచి అశేష స్పందన వస్తు ప్రజలు ఆదరిస్తూ ఆశీర్వదిస్తూ అత్యధిక మెజార్టీతో ఓట్లు వేసి గెలిపిస్తామని హామీ ఇస్తున్న ఓటర్లు. వార్డులోని ఓటర్లుతో మమేకమై ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్న అభ్యర్థి పేపర్ ఖాదర్ పాషా. టిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధిని, ఇచ్చిన సంక్షేమ పథకాలను 4వ వార్డు ప్రజలకు వివరిస్తూ విజయం వైపు ముందుకు దూసుకుపోతున్న పేపర్ ఖాదర్ పాషా. టిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ సీఎం కేసీఆర్ అందించిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు ఇంటింటికి వెళ్లి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 4వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పేపర్ ఖాదర్ బాషా, 4వ వార్డు ఇంచార్జ్ కారంగి బ్రహ్మయ్య, ఏం డి. ఎక్బల్, మాజీ మండల అధ్యక్షులు రామచంద్రయ్య, మాజీ సర్పంచ్ ఖాజా, షాబుద్దీన్, సంపంగి మద్దిలేటి, బంకలి మద్దిలేటి, భోగ్యం రామ్ చందర్ నాయుడు, మాజీ సర్పంచ్ దశరథం, రవీందర్ గౌడ్, శ్రీను, రాముడు, నాగేష్, రాజు, వార్డులోని బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు మహిళలు యువకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





# మున్సిపల్ ఎన్నికలకు సర్వం సిద్ధం

**అధికారులు, సిబ్బందికి శిక్షణ పూర్తి**

**పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్**

**ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్**

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి**

**ఫిబ్రవరి 8**

జిల్లాలో మున్సిపల్ ఎన్నికలకు సర్వం సిద్ధం చేసినట్లు ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ వెల్లడించారు. ఎన్నికలకు సంబంధించి అధికారులు, సిబ్బంది నియామకం, శిక్షణ పూర్తి చేశామని తెలిపారు.

### ప్రణాళిక ప్రకారం ముందుకు..

మున్సిపల్ ఎన్నికల కోడ్ విడుదల అయిన వెంటనే ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పక్కా ప్రణాళిక ప్రకారం..అధికారులు సిబ్బందికి శిక్షణ ఇచ్చేందుకు కార్యాచరణ రూపొందించి, పూర్తి చేశారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, పోలింగ్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు పక్కాగా చేసేలా ప్లాన్ రూపొందించారు. సిరిసిల్ల, వేములవాడ లోని సినారె కళామందిరాల్లో ఏర్పాటు చేసిన రిసెప్షన్ అండ్ కౌంటింగ్ కేంద్రాల్లో ఎస్పీ మహేష్ బి గీతే తో కలిసి పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించారు. సిరిసిల్ల, వేములవాడలోని స్టాటిక్ సర్వేలెన్స్ టీమ్ చెక్ పోస్టులను ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పలుమార్లు ఆకస్మికంగా తనిఖీ చేశారు.

### పీపీటీ ద్వారా శిక్షణ

ఎన్నికల సంఘం నిబంధన ప్రకారం ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బందికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఇప్పటికే శిక్షణ ఇచ్చారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే అలాగే సర్వీస్ ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించారు. సిరిసిల్ల, వేములవాడలోని మున్సిపల్ కార్యాలయాల్లో ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేసి.. కావలసిన ఫారాలను అందుబాటులో ఉంచి ఓటు హక్కు వినియోగించుకునేలా సౌకర్యాలు కల్పించారు. ఇప్పటికే అన్ని పోలింగ్ కేంద్రాలను ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పరిశీలించి.. దివ్యాంగులకు ర్యాంపు, అధికారులు, సిబ్బందికి కనీస వసతులు కల్పించేలా ఆదేశాలు ఇచ్చారు.

67 వార్డులు.. లక్ష 20వేలకు పైగా ఓటర్లు.. జిల్లాలో సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలు ఉన్నాయి. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో మొత్తం 39 వార్డులు, వేములవాడ మున్సిపల్ పరిధిలో 28 వార్డులు ఉన్నాయి. మొత్తం కలిసి 67 వార్డులు ఉన్నాయి. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో 117, వేములవాడ మున్సిపల్ పరిధిలో 58 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. రెండు మున్సిపాలిటీల పరిధిలో మొత్తం 283 (సిరిసిల్ల 170, వేములవాడ 113) మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో 39,942 మంది పురుషులు, 42,011 మంది మహిళా ఓటర్లు, 06 ఇతర ఓటర్లు ఉన్నారు. మొత్తం ఓటర్లు 81,959 మంది ఉన్నారు. అలాగే వేములవాడ మున్సిపల్ పరిధిలో 19,580 మంది పురుషులు, 21,279 మంది మహిళా ఓటర్లు, 18 ఇతర ఓటర్లు ఉన్నారు.మొత్తం ఓటర్లు 40,877 మంది ఉన్నారు. . రెండు మున్సిపాలిటీలో కలిపి 1,22,836 మొత్తం ఓటర్లు ఉన్నారు.

### ఎన్నికల అధికారులు..

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో రిటర్నింగ్ అధికారులు 15, వేములవాడ మున్సిపల్ పరిధిలో రిటర్నింగ్ అధికారులు 12 కలిపి మొత్తం 27 మందికాగా, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో 15, వేములవాడ మున్సిపల్ పరిధిలో 12 కలిపి మొత్తం 27 మందిని నియమించారు. సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల్లో కలిపి జోనల్ ఆఫీసర్స్ 21, ఫ్లయింగ్ స్క్వాడ్ టీంలు 4, స్టాటిక్ సర్వేలెన్స్ టీమ్ లు 12 ఏర్పాటు చేశారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో ప్రిసైడింగ్ అధికారులు 140, వేములవాడ మున్సిపల్ పరిధిలో ప్రిసైడింగ్ అధికారులను 70 మందిని నియమించారు. రెండు మున్సిపాలిటీలలో కలిపి ఏపీఓలు మొత్తం 210 మందిని నియమించారు. ఓపీఓలు మొత్తం 630 మందిని నియామకం చేసారు.

### అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో పోలీస్ అధికారులు, సిబ్బంది కలిపి 400, వేములవాడ మున్సిపల్ పరిధిలో పోలీసు అధికారులు, సిబ్బంది కలిపి 300.. మొత్తం 700 మందిని నియమించారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశారు.

### ఓటరు జాబితాలో పేరు ఉండి ఓటరు గుర్తింపు కార్డు లేకున్నా..

ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఓటరు జాబితాలో పేరుండి .. ఓటరు గుర్తింపు కార్డు (ఎపిక్ కార్డు) కాకుండా ఈ కింద చూపిన ప్రత్యామ్నాయ ఫొటో ఐడీలలో దేనినైనా ఒకటి పోలింగ్ సిబ్బందికి చూపి తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చు. ఆధార్, ఉపాధి



హామీ జాబ్ కార్డు, బ్యాంకు, తపాలా కార్యాలయం జారీ చేసిన ఫొటోతో కూడిన పాస్ బుక్, కేంద్ర కార్మికశాఖ జారీ చేసిన ఆరోగ్య బీమా స్మార్ట్ కార్డు లేదా ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, నేషనల్ పాపులేషన్ రిజిస్టర్(ఎన్పిఐ) కింద రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సెస్ కమిషనర్ ఇండియా(ఆర్ జి ఐ )జారీ చేసిన స్మార్ట్ కార్డు, భారతీయ పాస్ పోర్ట్, ఫొటోతో కూడిన పెన్షన్ పత్రాలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, పీఎస్ యూలు, పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు జారీ చేసిన ఉద్యోగ గుర్తింపు కార్డులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు జారీ చేసిన అధికారిక గుర్తింపు కార్డులు, కేంద్ర సామాజిక న్యాయ సాధికారత మంత్రిత్వ శాఖ జారీ చేసిన యూనిక్ డిజేబుల్ గుర్తింపు కార్డు (యూడీఐడీ)లు కలిగి ఉండాలి.

### ఓటు హక్కును వినియోగించుకోవాలి

**- ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్**

జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రజలందరూ సహకరించాలి. మున్సిపల్ ఎన్నికల్లో అర్హులందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి.

# పదేళ్లు పాలించి పదుల సార్లు ఇదిగో అదిగో అన్న డబుల్ రోడ్డు

**ఇప్పుడు మేమే తెచ్చాము అని చెప్తున్న బిఆర్ఎస్ నాయకుల మాటలు హాస్యాస్పదం**

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి**

**నేషనలిస్ట్ వాయిస్ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 08**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూరు(ఎం) మండలం గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో సెంట్రల్ లైటింగ్ తో పాటు డబుల్ రోడ్డు ఇదిగో వచ్చే అదిగో వచ్చే అని పదుల సార్లు పలు వార్త పత్రికలలో రాతలు రాయించుకొని ఇప్పుడు మేమే రోడ్డు వేయిస్తున్నట్లు,కలెక్టర్ నిధులతో వేయిస్తున్నట్లు వాట్సాప్ లలో మెసేజ్ లు, పలు వార్తా పత్రికలలో వార్తలు రాయించుకోవడం సిగ్గు చేటు,కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల విజ్ఞప్తి మేరకు ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య సహకారంతో గత సంవత్సరం 2025 జనవరిలోనే, 175 లక్షల నిధులతో రోడ్డు పనులను ప్రారంభించుకోవడం జరిగింది. అయితే రోడ్డు పనులలో భాగంగా హై స్కూల్ నుంచి ప్రస్తుత సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ ఇంటి వద్దకు రోడ్డు పై వర్షం నీళ్ళు నిలుస్తాయని అందుకోసం సీసీ వేయాలని అధికారుల సూచన మేరకు ఎస్టిమేషన్ పెంచుతూ సీసీ రోడ్డు కోసం అదనంగా ఐవీ=ఖీ నిధుల ద్వారా మరో 80 లక్షల రూపాయల నిధులను ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య సహకారంతో మంజూరి ఇప్పించారు.దానికి మేమే నిధులు తెప్పించి రోడ్డు వేయిస్తున్నట్లు, ఎమ్మెల్యే దగ్గరి కలెక్టర్ దగ్గరికి వెళ్లి తామే నిధులు తెచ్చినట్లు మేమే రోడ్డు ప్రారంభిస్తున్నట్లు ఫోటోలు పెట్టి తప్పుడు మెసేజ్ లు వార్తలతో జనాలను తప్పు తోవ పట్టించడం సరైనది కాదని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో



జరిగిన సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు,జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బాషబోయిన పాపయ్య,మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి, మాజీ ప్యాక్స్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోతగాని మల్లేష్,మాజీ ప్యాక్స్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి,మండల మత్స్య సహకార అధ్యక్షులు ఎద్దు వెంకటేశ్వర్లు, మాజి దేవస్థాన చైర్మన్ దొంతరబోయిన భాస్కర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చిత్తర్ల అనిల్, నాయకులు కొమిరెల్లి నర్సి రెడ్డి,సుంకరి నిరంజన్, బెజ్జరబొయిన సాయి తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచిన 2009 టెన్త్ క్లాస్ బ్యాచ్

**గార్ల ఫిబ్రవరి 8 (నేషనలిస్ట్ వాయిస్ )**

గార్ల మండల పరిధిలో రాంపురం గ్రామంలో ఇటీవల మృతి చెందిన మునగాల నాగభూషణం గారి దశదిన కర్మ సందర్భంగా ఆయన కుమారుడు అవినాష్ స్నేహితులు మానవత్వాన్ని చాటుకున్నారు. 2009 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన స్నేహితులందరూ కలిసి, తమ వంతు సహాయంగా 33 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని ఆదివారం కుటుంబ సభ్యులకు అందజేశారు. కష్టకాలంలో ఉన్న స్నేహితుడికి అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ మొత్తాన్ని సేకరించినట్లు వారు తెలిపారు.ఈ ఆర్థిక సహాయాన్ని అందజేయడంలో సహకరించిన రాంపురం గ్రామవాసి సిరిమర్తి వెంకటేష్ ను మరియు స్నేహితులను కుటుంబ సభ్యులు అభినందించారు ఈ కార్యక్రమంలో సిరిమర్తి వెంకటేష్ రావూరి ప్రశాంత్ సురేష్ రాజశేఖర్ మలీదు కోటేష్ కుమార్తెలు, కల్పనా కళ్యాణి మునగాల మనోహర్, వెంకటేష్ మరియు ఇతర బంధుమిత్రులు పాల్గొన్నారు.



## కుద్దుస్ వివాహ మహోత్సవం లో లింగాల పోలీసు బృందం

**నాగర్ కర్నూల్ నేషనలిస్ట్ వాయిస్**

లింగాల మండల పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న కుద్దుస్ వివాహ మహోత్సవం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఉన్న తీగల కన్వెన్షన్ హాల్లో ఆదివారం జరిగింది.. ఈ వివాహ శుభకార్యానికి హాజరైన నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకటేష్ గౌడ్. ప్రతాప్.కొండలు.లీలాబాయి .ఉషన. రాజేందర్. బాలరాజు .మధు. శివశంకర్. మాల్యా.రాము. హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



## విజయం వైపు దూసుకు పోతున్నా, 11వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కనుక రామ్ పర్వతాలు!

**- అభివృద్ధికి పట్టం కట్టి ఆశీర్వదించి...**

**- భారీ మెజార్టీతో గెలిపించాలని .. ఓటర్లకు అభ్యర్థన**

**కల్వకుర్తి ఫిబ్రవరి 8 నేషనలిస్ట్ వాయిస్**

కల్వకుర్తి మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మున్సిపల్ చైర్మన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ లు బలపరిచిన. కాంగ్రెస్ పార్టీ 11వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి కనుక రామ్ పర్వతాలు అభ్యర్థిగా, బీ పామ్ ,అందుకున్న రోజు నుండి ఇంటింటి ప్రచారంలో గెలుపే లక్ష్యంగా విజయం వైపు అడుగులు వేస్తూ ప్రజల సమస్యలు తెలిసిన వ్యక్తి అని వార్డు సభ్యులు అడుగడుగున కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను తెలుసుకొని ఉత్సాహంగా ముందుకు వస్తున్న కాలనీవాసులు ఇంటింటి ప్రచారంలో భాగంగా కౌన్సిలర్ అభ్యర్థి కనుక రాంపర్వతాలు మాట్లాడుతూ నేను గతంలో ఎంపీటీసీగా పనిచేసిన అనుభవం ఉంది రాజకీయంలో అనుభవం ఉన్న వ్యక్తిగా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని కాలనీ లో సమస్యలు మరి ముఖ్యంగా సిసి రోడ్లు డ్రైనేజీలు అవసరం చాలా ఉన్నాయి అభివృద్ధికి సహకరించి కసిరెడ్డి నారాయణరెడ్డి మన కల్వకుర్తిలో సిసి రోడ్లు డ్రైనేజీలు 70 కోట్ల రూపాయలతో అనేక రకాల పనులు చేయడం జరిగింది ఇందిరమ్మ ఇండ్ల ద్వారా ఇల్లు లేని చాలా మందికి మేలు జరిగిందని నన్ను గెలిపిస్తే మన కాలనీకి కావలసిన ప్రతి పనిని చేసుకోవడానికి వీలుంటుందని తెలియజేశారు 11వ వార్డు సభ్యునిగా మీరందరూ స్పందించి చేతి గుర్తుకు ఓటు వేయాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు కాలనీ ప్రజలకు వివరించారు. "చేతి గుర్తుకు ఓటు వేస్తే జీవితాంతం సేవ చేస్తానని ఒక్కసారి అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పర్వతాలు కాంగ్రెస్ నాయకులు సామ బంగారయ్య మేకల స్వామి మేకల కురుమయ్య చెదురుపల్లి శ్రీశైలం జంగయ్య ,కాలనీవాసులు, మహిళలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పాలన రెండు సంవత్సరాలలో అట్టర్ ఫ్లాప్ ఆమనగల్ మున్సిపాలిటిపై ఎగిరేదిగులాబీ జెండే

**లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్**

**ఆమనగల్ ప్రజలందరూ కేసీఆర్ రావాలి ఆమనగల్ అభివృద్ధికావాలిఅంటున్నారు కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్**

**కల్వకుర్తి ఫిబ్రవరి 08 నేషనలిస్ట్ వాయిస్**

ఆమనగల్ పట్టణ కేంద్రంలో 3వ మూడవ వార్డు కౌన్సిలర్ అంజలి రమేష్. నాలుగో వార్డ్ కౌన్సిలర్ ఆంజనేయులు. పదో వార్డ్ కౌన్సిలర్ పద్మ జగదీష్ గెలిపే లక్ష్యంగా ఆమనగల్ పట్టణ కేంద్రంలో రంగంలోకి దిగిన లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు దశరథ్ నాయక్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితిలో ఆమనగల్ పట్టణ ప్రజలు లేరని కాంగ్రెస్ పాలన రెండు సంవత్సరాల్లో ప్రజలలో కాంగ్రెస్ పార్టీ నమ్మకం కోల్పోయిందని ఆమనగల్ పట్టణ కేంద్రం అభివృద్ధికి నోచుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వ హామీలు నీళ్ల మీద అక్షరాలేనని హామీలే తప్ప అభివృద్ధి ఎక్కడ కనరావడం లేదని మూడు నాలుగు పది వార్డుల కౌన్సిలర్లు అంజలి రమేష్ .ఆంజనేయులు.పద్మ జగదీష్ అమంగల్ పట్టణ కేంద్రంలో బిఆర్ఎస్ కౌన్సిలర్లుగా పోటీ చేస్తున్నారని వారిని ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ తోనే ఆమనగల్ పట్టణ కేంద్రం అభివృద్ధి చెందిందని ఎన్నో సంక్షేమ పథకాలు నిరుపేదలకు అందించిన ఏకైక పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే అభివృద్ధికి ఓటు వేసినట్టేనని దశరథ్ నాయక్ అన్నారు.మున్సిపాలిటీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి అభ్యర్థులను గెలిపించాలని కౌన్సిలర్ అభ్యర్థులతో కలిసి ఆయన ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి మా అభ్యర్థులను గెలిపిస్తుందనీ అన్నారు. మిషన్ భగీరథ తాగునీరు, రైతుబంధు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లాంటి కేసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలే కనిపిస్తున్నాయన్నారు.ఆమనగల్లు మున్సిపాలిటీలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు శ్రీను నాయక్ ప్రియ రమేష్ హనుమాన్ పల్లి సర్పంచ్ శ్రీను నాయక్ మండల పార్టీ అధ్యక్షులు పరమేష్ ఉప సర్పంచ్ మహేష్ మాజీ డైరెక్టర్ లయక్ అలీ మాజీ రైతు సమితి అధ్యక్షులు నరసింహ కోటియా నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు



## నల్ల పోచమ్మకు బోనాలు

**నేషనలిస్ట్ వాయిస్ /చిన్నశంకరంపేట**

శ్రీ రేణుక ఎల్లమ్మ నాలుగవ వార్షికోత్సవ సందర్భంగా ఆదివారం చిన్నశంకరంపేట మండలం సూరారం గ్రామంలో నల్ల పోచమ్మకు గౌడ సంఘం ఆధ్వర్యంలో బోనాలు అమ్మవారికి సమర్పించారు. అంతకుముందు రేణుక ఎల్లమ్మ ఆలయంలో గణపతి పూజ, పుణ్యా వచనం, అఖండ దీపారాధన, రుత్వికరణము, రక్షాబంధనం కార్యక్రమాలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగాయి.



## జగిత్యాల పట్టణంలోని మెప్మా భవనంలో మున్సిపల్ ఎన్నికల బ్యాలెట్ పేపర్లను పర్యవేక్షించిన జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజా గౌడ్

ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలి

**జగిత్యాల టౌన్ ఫిబ్రవరి 08:(నేషనలిస్ట్ వాయిస్ ).**

జగిత్యాల పట్టణంలోని మెప్మా భవనంలో రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల బ్యాలెట్ పేపర్ల ను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజా గౌడ్ పర్యవేక్షించారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా బ్యాలెట్ పేపర్ల ధృవీకరణ చేపట్టినట్లు తెలిపారు. నిర్దేశిత ఎన్నికల నిబంధనల ప్రకారం పరిశీలన ప్రక్రియ కొనసాగిందని తెలిపారు. బ్యాలెట్ పేపర్ల సీల్‌లు మరియు సీరియల్ నంబర్లను తనిఖీ చేశారు. సంబంధిత రికార్డులతో బ్యాలెట్ పేపర్ల వివరాలను పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన, ఎన్నికల సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.






## సాంఘిక సంక్షేమ బాలుర వసతిగృహం విద్యార్థులు విహారయాత్ర

### మన్ననూర్ మ్యూజియం, ఉమా మహేశ్వరం టెంపుల్

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 8 నేషనలిస్ట్ వాయిస్**

సాంఘిక సంక్షేమ వసతి గృహాల విద్యార్థులు ఆదివారం విహార యాత్రకు తరలి వెళ్లారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని 29 వసతి గృహాలలో పదవ తరగతి చదువుతున్న బాల ,బాలికలు, 530 విద్యార్థులు విహారయాత్రలో పాల్గొని ఉమామహేశ్వర టెంపుల్ దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం టెంపుల్ సమీపంలో ఉన్న అటవీ ప్రాంతం. కొండలు. పక్షులు. లోతట్టు ప్రాంతం. చూడదగిన ప్రదేశాన్ని చూసి తిలకించారు. అనంతరం మన్ననూర్ మ్యూజియం, తిలకించారు. ఒకరోజు ఎంతో ఆనంద ఉత్సాహంగా గడుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి ఉమాపతి. ఏ ఎస్ సి డి ఓ పాండు నాయక్. హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఆలేటి కృష్ణయ్య. మల్లయ్య .రామస్వామి .రామాంజనేయులు. యాదయ్య. రవితేజ .రాధ .సంతోష్. కృష్ణయ్య .రవికుమార్. బాలరాజు .లక్ష్మీదేవి. మౌనిక . దశరథం, బాలరాజు, విజయ్, మోహన్, సుధాకర్ , హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ సీనియర్ అసిస్టెంట్ కవిత .బాలస్వామి. అర్జున్. నాలుగో తరగతి సిబ్బంది విద్యార్థులు పాల్గొనడం జరిగింది







## నూతన వధూవరులను ఆశీర్వదించిన మడ్డి ఇమాన్ గౌడ్

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 8 నేషనలిస్ట్ వాయిస్**

మరికల్ గ్రామానికి చెందిన శ్రీమతి షాబెరా బేగం భర్త మహబూబ్ ఆలీ గారి ఆహ్వానం మేరకు పెద్దకొత్తపల్లి మండలంలో పిఎంఆర్ ఫంక్షన్ హాల్ లో వారి కుమారుడు ఎండి ముక్తార్ &రేష్మబేగం గారి వివాహానికి హాజరై నూతన వధూవరులను కాంగ్రెస్ యువ నాయకులు మడ్డి ఇమాన్ గౌడ్ ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పుట్ట కృష్ణవేణి రాములు ఎండి హబీబ్ మారోజు నరేంద్ర చారి వార్డు మెంబర్ ఎండి సలీం విలేకర్ భాను ప్రసాద్ మరియు ఆర్ఎంపీ డాక్టర్ నిరంజన్ ఎండీ ఖలీల్ నక్క స్వామి ఎండి బాలమియా బొల్లె ఉదయ్ కుమార్ ఎండి జిలాని తదితరులు పాల్గొన్నారు.



# కరీంనగర్ మున్సిపల్ ఎన్నికలు

## శాంతి భద్రతల పరిరక్షణకు పటిష్ట చర్యలు - సీపీ గౌష్ ఆలం

**కరీంనగర్, నేషనలిస్ట్ వాయిస్ ఫిబ్రవరి 08,**

రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో, కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని (వీశీఎవశ్రీ జశీఎవ శీట జశీఅఎబష్) అత్యంత పకడ్బందీగా అమలు చేస్తున్నామని జిల్లా పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం గారు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు జమ్మికుంట, హుజురాబాద్ మరియు చొప్పదండి మున్సిపాలిటీల్లో ఎన్నికలు సజావుగా సాగేందుకు పోలీసు శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని ఆయన పేర్కొన్నారు.






**ముఖ్యమైన భద్రతా చర్యలు:**

నిఘా బృందాల ఏర్పాటు: ఎన్నికల నిబంధనల అమలు కోసం జిల్లా వ్యాప్తంగా 4 స్టాటిక్ సర్వేలెన్స్ టీములు (ూూు), 4 ఫ్లైయింగ్ స్క్వాడ్ టీములు (ఖీూ) నిరంతరం పని చేస్తున్నాయని సీపీ తెలిపారు.

**ముందస్తు చర్యలు:**

గత ఎన్నికల నేరస్థులు మరియు శాంతి భద్రతలకు విఘాతం కలిగించే సంఘ విద్రోహ వ్యక్తులను గుర్తించి వారిని ఇప్పటికే బైండ్ ఓవర్ చేస్తున్నట్లు సీపీ తెలిపారు.

ఆయుధాల డిపాజిట్: జిల్లాలో వ్యక్తిగత లైసెన్స్ ఆయుధాలు కలిగిన వారు తక్షణమే వాటిని సంబంధిత పోలీస్ స్టేషన్లలో డిపాజిట్ చేయాలని ఆదేశించి, వందశాతం డిపాజిట్ అయ్యేలా చర్యలు తీసుకున్నట్లు సీపీ తెలిపారు. క్లస్టర్ల విభజన: కరీంనగర్ కార్పొరేషన్‌లోని 66 వార్డులను వివిధ క్లస్టర్లుగా విభజించామని, ఏదైనా సమస్య తలెత్తితే నిమిషాల్లో స్పందించేలా మల్టిపుల్ పెట్రోలింగ్ పార్టీలను రంగంలోకి దించినట్లు వెల్లడించారు.

**ఎన్నికల నాటి ప్రణాళిక:**

అధికారుల నియామకం: బందోబస్తు ప్రణాళికలో భాగంగా ప్రతి రెండు రూట్లకు ఒక ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారిని, ప్రతి నాలుగు రూట్లకు ఒక ఏసీపీ స్థాయి అధికారిని పర్యవేక్షకులుగా నియమించినట్లు తెలిపారు.టెక్నాలజీ వినియోగం: కార్పొరేషన్ పరిధిలో 25 శాతం కేంద్రాలను 'క్రిటికల్' (సున్నితమైనవి) గా గుర్తించామని, అక్కడ వెబ్ కాస్టింగ్ మరియు సీసీ కెమెరాల ద్వారా నిరంతరం నిఘా ఉంటుందని పేర్కొన్నారు.అవగాహన కార్యక్రమాలు: ఓటర్లు ప్రజలకు ఎన్నికల నియమ నిబంధనలపై పోలీసు శాఖ తరపున ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సీపీ తెలిపారు.ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలు రాజకీయ పార్టీలు పోలీసు వారికి సహకరించాలని సీపీ గౌష్ ఆలం కోరారు.

## యాదవ యువత చైతన్యవంతులు అవ్వాలి

### - ఎంపీడీవో ముత్యాలరావు

**పినపాక ప్రతినిధి, ఫిబ్రవరి 08, (నేషనలిస్ట్ వాయిస్) :**

యాదవ యువత సామాజికంగా చైతన్య వంతులవ్వాలని ఎంపీడీవో ముత్యాలరావు అన్నారు. ఆదివారం మల్లెలమడుగు గ్రామంలో ఏర్పాటు చేసిన యాదవ యువత క్యాలెండర్ ఆవిష్కరణలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రైతు వేదిక ప్రాంగణం లో వెలమ రాజేందర్ అధ్యక్షతన జరిగిన మల్లెలమడుగు, మొండికుంట, రామచంద్రపురం గ్రామాలలోల సమావేశం నిర్వహించారు. తొలుత యాదవ యువత క్యాలెండర్ ఆవిష్కరించారు. క్యాలెండర్ అన్ని వర్గాల వారికి అనుకూలంగా సమగ్ర వివరాలతో ఉందని అన్నారు. విశిష్ట అతిధులుగా హాజరైన సారపాక సీనియర్ ఉపాధ్యాయులు మల్లెల సత్యనారాయణ, కమలాపురం ప్రధానోపాధ్యాయులు బొల్లం ఐలయ్య, భద్రాచలం రిటైర్డ్ ఏ టి డబ్ల్యూ ఓ తుప్పతూరి వీరసోములు,సర్గం బాలనర్సయ్య, తూము పెద్ద రాఘవులు లు ఉపన్యాసిస్తూ సమాజం లో బాగా వెనుక పడ్డ యాదవులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే ప్రధానంగా విద్య పై ద్రుష్టి పెట్టాలన్నారు. అదేవిధంగా ఉద్యోగ ఉపాధి రంగాలలో స్థిరపడి ఆర్థిక వనరులను సమీకరించుకొని అభివృద్ధి చెందాలన్నారు. ఈ సమావేశంలో యాదవులు, దేవరపు శ్రీనివాస్, తూము చిన్న వీర రాఘవులు, కోడి పెద్ద వెంకన్న, బద్ది సందీప్, వేల్పుల నారాయణ, పసుల వినయ్, చిట్యాల సత్యం, బద్ది సాయిలు, బాతుక ఐలయ్య, తూము వెంకన్న,దారపు శ్రీనివాస్, మంగి విజయ్ తదితర యాదవులు పాల్గొన్నారు.




## ఎన్నికల ప్రచారం ముగిసిన అనంతరం మున్సిపల్ పరిధిలో ఓటరు కానీ వ్యక్తులు ఉండరాదు

### - జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్

**జగిత్యాల టౌన్ ఫిబ్రవరి 08:(నేషనలిస్ట్ వాయిస్ ).**




మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో, ఎన్నికల ప్రచారం ముగిసిన అనంతరం సంబంధిత మున్సిపల్ పరిధిలో ఓటర్లు కాని వ్యక్తులు ఎవరూ ఉండరాదని జగిత్యాల జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. ఎన్నికల నిబంధనల ప్రకారం, ప్రచార గడువు ముగిసిన తర్వాత ఇతర ప్రాంతాలకు చెందిన రాజకీయ కార్యకర్తలు, మద్దతుదారులు, ప్రచారకులు మున్సిపల్ పరిధిని తక్షణమే విడిచి వెళ్లాలని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా కొనసాగితే, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రలోభాలకు గురి చేసే చర్యలు, డబ్బు, మద్యం, బహుమతులు పంపిణీ చేయడం వంటి అక్రమ కార్యకలాపాలపై జీరో టాలరెన్స్ విధానం అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ తరహా చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అలాగే, శాంతి భద్రతలకు భంగం కలిగించే అవకాశం ఉన్న రౌడీ షీటర్లు, అసాంఘిక శక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తామని తెలిపారు.ఎన్నికల నియమావళి ప్రకారం, ప్రచార గడువు ముగిసిన తర్వాత సామాజిక మాధ్యమాల ద్వారా ఎన్నికల ప్రచారం పూర్తిగా నిషేధించబడిందని, వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి ప్లాట్‌ఫామ్‌లపై కూడా నిఘా కొనసాగుతుందని పేర్కొన్నారు. ప్రజలు స్వేచ్ఛాయుతంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ఎన్నికలు నిర్వహించడమే జిల్లా పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఎన్నికల సమయంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు.ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించి, పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్పీ అశోక్ కుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## హత్య కేసులో నిందితుని అరెస్ట్

**పినపాక ప్రతినిధి, ఫిబ్రవరి 08, (నేషనలిస్ట్ వాయిస్) :**

యువకుడ్ని హత్య చేసిన కేసులో నిందితున్ని ఆదివారం అశ్వాపురం సిఐ జి. అశోక్ రెడ్డి అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని చవిటిగూడెం గ్రామంలో ఈనెల 6వ తేదీన భాతిక విజయ్ అనే వ్యక్తి అతిగా మద్యం సేవించి ఇంటి వద్ద తల్లి సత్యవతిని విపరీతంగా కొడుతున్నాడు. ఈ క్రమంలో ఆమె పెద్ద కుమారుడు అరుణ్ కి విజయ్ కి మధ్య తీవ్ర వివాదం చోటుచేసుకుంది. దీంతో కోపోద్రిక్తుడైన అరుణ్ పక్కనే ఉన్న మంచం కర్రతో కొట్టాడు. ఈ ఘటనలో అతనికి గాయాలవడంతో తొలుత అశ్వాపురం ఆసుపత్రికి అక్కడనుండి మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు మృతి చెందాడని తెలిపారు. మృతుడి సోదరులపై అత్యా నేరం కింద కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు సీఐ తెలిపారు.




## ఆర్టీసీ యాజమాన్యంపై మహిళలు ఆగ్రహం

### స్టేజీలలో ఆగని బస్సులు ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు

**పినపాక ప్రతినిధి, ఫిబ్రవరి 08, (నేషనలిస్ట్ వాయిస్):**

ఆర్టీసీ యాజమాన్యంపై మహిళా ప్రయాణికులు తీవ్రమైన ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉచిత బస్సు పేరుతో సర్వీసులను నడుపుతూ స్టేజీలలో ఆర్టీసీ డ్రైవర్లు ఆపకుండా వెళ్లడం పట్ల ప్రయాణికులు అసహనానికి గురవుతున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కరకగూడెం మండల పరిధిలోని బస్ స్టాప్‌ల వద్ద నిలబడి, చేతులు ఊపుతూ బస్సు ఆపాలని ప్రయత్నించినా, ఆర్టీసీ డ్రైవర్లు బస్సులను ఆపకుండా దూసుకెళ్తున్నారని ఆరోపిస్తున్నారు. బస్ స్టాప్‌లు ప్రధాన రహదారి నుంచి కొంత దూరంగా ఉండటం వల్ల, రోడ్డుకు దగ్గరగా వచ్చి నిలబడ్డా కూడా బస్సులు ఆగడం లేదని తెలిపారు. కొన్నిసార్లు బస్సులు పూర్తిగా ఖాళీగా వెళ్తున్నప్పటికీ, పాసింజర్లు స్పష్టంగా ఆపమని సంకేతం ఇచ్చినా డ్రైవర్లు పట్టించుకోకపోవడం బాధాకరమని మహిళలు పేర్కొన్నారు. దీని వల్ల పనులకు, ఆసుపత్రులకు, మార్కెట్లకు వెళ్లే మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. విద్యార్థినులు, వృద్ధ మహిళలు ఎక్కువసేపు రోడ్డుపై వేచి ఉండాల్సి రావడం భద్రతాపరమైన ఆందోళనలకు దారితీస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. బస్సు ఆగకపోవడంతో ఆటోలు, ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సి వస్తోందని, ఉచిత బస్సు పథకం ఉన్నప్పటికీ అదనపు ఖర్చులు భరించాల్సి వస్తోందని మహిళలు వాపోతున్నారు. ఇది ప్రభుత్వ ఉద్దేశ్యానికి విరుద్ధమని వారు అభిప్రాయపడ్డారు. ఈ పరిస్థితిపై సంబంధిత ఆర్టీసీ అధికారులు తక్షణమే స్పందించి, డ్రైవర్లపై పర్యవేక్షణ పెంచి, నిర్దేశిత బస్ స్టాప్‌ల వద్ద తప్పనిసరిగా బస్సులు ఆపేలా చర్యలు తీసుకోవాలని మహిళా ప్రయాణికులు కోరుతున్నారు. ఉచిత బస్సు పథకం ప్రయోజనం నిజంగా మహిళలకు అందేలా అధికారులు చొరవ చూపాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు....



# మున్సిపల్ ఎన్నికల సన్నద్ధత

## స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించిన పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం.

**కరీంనగర్, నేషనలిస్ట్ వాయిస్ ఫిబ్రవరి 08;**

రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం నేడు క్షేత్రస్థాయిలో పర్యటించారు. మున్సిపల్ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి ఆయన కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల కోసం ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లు మరియు కౌంటింగ్ కేంద్రాలను వ్యక్తిగతంగా సందర్శించి, భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. క్షేత్రస్థాయి తనిఖీ: స్థానిక ఎస్.ఆర్.ఆర్ (ా==) ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేయబోయే కౌంటింగ్ కేంద్రాలను మరియు స్ట్రాంగ్ రూమ్‌లను సిపి గారు క్షుణ్ణంగా పరిశీలించారు. భవనాల సామర్థ్యం, ప్రవేశ మరియు నిష్క్రమణ మార్గాలు, సిసిటివి నిఘా ఏర్పాటుపై అధికారులకు పలు సూచనలు చేశారు.భద్రతా ఆదేశాలు: ఎన్నికల ప్రక్రియ అత్యంత పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద నిరంతరం కట్టుదిట్టమైన నిఘా ఉండాలని, బందోబస్తు విషయంలో ఎటువంటి అలసత్వం వహించకూడదని స్పష్టం చేశారు. సమన్వయం: పోలీస్ మరియు మున్సిపల్ శాఖలు సమన్వయంతో పనిచేసి ఎన్నికల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ పర్యటనలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ, భీంరావు, ఏసీపీలు వెంకటస్వామి, యాదగిరిస్వామి, ఇన్స్పెక్టర్లు రాంచందర్ రావు, సృజన్ రెడ్డి, తిరుమల్, ఖరీముల్లా ఖాన్ మరియు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.






## అధికార పార్టీకి ఓటేస్తే అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తానంటున్న కొలుకుల హైమావతి శ్రీనివాసులు

**కల్వకుర్తి ఫిబ్రవరి 08 నేషనలిస్ట్ వాయిస్**

కల్వకుర్తి మున్సిపల్ ఎన్నికల ప్రకారం ఉప్పందుకుంది, 14వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి కొలుపుల హైమావతి శ్రీనివాసులు గడపగడపకు ప్రదించి ప్రజలకు చేతి గుర్తుకు వేయాలని కోరారు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు వివరించారు, పేదలు మధ్యతరగతి బడుగు బలహీన వర్గాల సంక్షేమమే మా లక్ష్యం, 14వ వార్డును సుందరంగా మార్చి అభివృద్ధి ఏమిటో చూపిస్తాను, అని హామీ ఇచ్చారు చేతి గుర్తుకు ఓటు వేస్తే జీవితాంతం సేవ చేస్తానని ప్రజలకు హృదయపూర్వక అభ్యర్థన చేశారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహిళలు కాలనీవాసులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## సమయం ముగిస్తుండడంతో ప్రచార హోరు కొనసాగిస్తున్న పార్టీ

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు మండలం ఫిబ్రవరి 8**

నల్గొండ జిల్లా చండూరు మున్సిపాలిటీ 4వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఇరిగి వెంకటమ్మ రామన్న కి మద్దతుగా ప్రచారం చేస్తున్న 4వ వార్డు అధ్యక్షులు ఇరిగి రామకృష్ణ, ఈ యొక్క కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రచార నిర్వహించారు.



## ప్రచారంలో నూతన వరవడులు

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు మండలం ఫిబ్రవరి 8**

మున్సిపల్ ఎన్నికల ప్రచార సమయంలో ఆటోలు, వాహనాల ద్వారా మైకులతో ప్రచారం నిర్వహించడం సర్వసాధారణం,కానీ నల్గొండ జిల్లా చండూరు మున్సిపాలిటీ లో వినూత్నంగా ద్విచక్ర వాహనంపై గల్లి గల్లి తిరుగుతూ సంతలో ఉపయోగించే మినీ మైకులతో అభ్యర్థులకు ఓటు వేయాలంటూ ప్రచారం నిర్వహిస్తున్నారు.



## కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలే విజయానికి బలం - పున్న కైలాస్ నేత

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు మండలం ఫిబ్రవరి 8**

నల్గొండ జిల్లా చండూరు మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీని గెలిపించేది తమ సంక్షేమ పథకాలేనని డీసీసీ జిల్లా అధ్యక్షుడు పున్న కైలాస్ నేత అన్నారు.ఆదివారం ఆయన చండూరులోని పలు వార్డుల్లో పర్యటించి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. బిఆర్ఎస్, బీజేపీ పార్టీలూ దొంగ హామీలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. ఆ పార్టీలకు ప్రజల మద్దతు లేదని, చండూరులో కాంగ్రెస్ వైపే ప్రజలు నిలిచారని స్పష్టం చేశారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని, అందుకే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో 9వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కల్మి కొండ పారిజాత జనార్ధన్, మండల పార్టీ అధ్యక్షుడు కొరివి ఓంకారం, మంచుకొండ సంజయ్,గట్టుపల్ సర్పంచ్ నామని జగన్నాథం,నేర్లకంటి రవికుమార్,కార్యకర్తలు పాల్గొన్నారు.



## కన్నుల పండుగగా బ్లూ బర్డ్ స్కూల్ 9వ వార్షికోత్సవం

### అందరినీ ఆకట్టుకున్న విద్యార్థుల సంస్కృతిక ప్రదర్శనలు

**శంషాబాద్. ఫిబ్రవరి 8. నేషనలిస్ట్ వాయిస్ .**

శంషాబాద్ పట్టణంలోని బ్లూ బర్డ్ స్కూల్ 9వ వార్షికోత్సవం శనివారం సాయంత్రం కనుల పండుగగా వైభవంగా నిర్వహించారు. బ్లూ బర్డ్ స్కూల్ డైరెక్టర్ వి సురేందర్ నాథ్ ఆధ్వర్యంలో శంషాబాద్ జిల్లా పరిషత్ హై స్కూల్ ప్లే గ్రౌండ్ లో జరిగిన కార్యక్రమానికి అంతర్జాతీయ హ్యూమన్ రైట్స్ సంస్థ నేషనల్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ గాయం భీష్మ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. క్రీడలు వ్యాసరచన పోటీలు తదితర అంశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు భీష్మా రెడ్డి. సురేందర్ నాథ్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్లూ బర్డ్ పాఠశాల కేవలం విద్యనే కాకుండా విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడం కోసం తర్ఫీదు ఇస్తున్నదని తెలిపారు. కేవలం వ్యాపార దృక్పథంతో కాకుండా సామాజిక కోణంలో కూడా ఆలోచించి విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మానసికంగా శారీరకంగా ధ్రువత్వం కల్పించడం కోసం క్రీడల్లో సైతం ప్రత్యేక శిక్షణను ఇవ్వడం జరుగుతుందన్నారు. చిన్నారులు బొడ్డు శివాంష్ పలువురు విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.







## 31 వ శ్రీ ద్వాదశ జ్యోతిర్లింగ మహా పడిపూజ కార్యక్రమం

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు మండలం ఫిబ్రవరి 8**

నల్గొండ జిల్లా చండూరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీ భవాని శంకర దేవాలయం లో ఆదివారం శివ స్వాముల ఆధ్వర్యంలో 31వ శ్రీ ద్వాదశ జ్యోతిర్లింగ మహా పడిపూజ, అభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో శివ స్వాములు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.





## సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల్లో 39 వార్డుల్లో బీజేపీ అభ్యర్థులను మున్సిపల్ ఎన్నికల్లో గెలిపించండి బీజేపీ తోనే అభివృద్ధి సాధ్యం

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 8**

రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణం లో బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి పాత్రికేయులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దగ్గర డబ్బులు లేవు ఆయనే స్వయంగా రేవంత్ రెడ్డి చేబుతున్నాడు,ఇక నిధులు ఎక్కడి నుండి తెస్తాడు ప్రజలు ఆలోచించలే ఇక బిఆర్ఎస్ గత 10సంవత్సరాలు పాలించిది ఎక్కడ అభివృద్ధి చేయలేదు, పైగా సిరిసిల్ల లో గత 3రోజులు గా తిరుగుతూ నేను దత్తత తీసుకోని అభివృద్ధి చేస్తా అంటుండు అప్పుడు మున్సిపల్ మంత్రి గా కేటీర్ ఉండే అప్పుడు తెల్వదా అయినా ప్రజలు ఎవరు కేటీర్ ను నమ్మే పరిస్థితి లో లేరు, అందుకు నిదర్శనం అయన తిరిగిన వార్డులలో స్వయంగా వ్యతిరేకత చూపెట్టారు, అందుకే బీజేపీ కి ఓటేసి గెలిపిస్తే కేంద్ర నిధులతో అభివృద్ధి చేస్తాం ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వ నిధులతో నే అభివృద్ధి నడుస్తుంది,, వాడ వాడల బోర్లు మరియు బోరు పైపులు ఇంటిఇంటికి పెట్టడం జరిగింది, సిరిసిల్ల లో బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తే రూపురేఖలు మారుతాయి అన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి తదితరులు పాల్గొన్నారు.



## సిరిసిల్ల మున్సిపాలిటీ లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 8**

సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచారంలో నిర్వహించిన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు,పొన్నం ప్రభాకర్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న డీసీసీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్,కేకే మహేందర్ రెడ్డి,ఇతర ముఖ్య నేతలు.. సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని విజ్ఞప్తి చేసిన మంత్రులు..అంబేద్కర్ సర్కిల్ లో జరిగిన భారీ కార్నర్ మీటింగ్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించండి.. ప్రజా పాలన ప్రభుత్వం లో అనేక సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నాం.. కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించండి..నేతన్నలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఎన్నికల్లో గెలిపించండి.. ఈ ప్రాంత నేతన్నల కు మరింత లబ్ధి జరుగుతుంది..గతంలో ఈ ప్రాంతంలో 35 వేల అంత్యోదయ కార్డులు ఉండే దానిని తొలగించారు..వాటిని పరిశీలించాలి..సిరిసిల్ల మున్సిపాలిటీ లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి.. సిరిసిల్ల మున్సిపాలిటీ లో అత్యధిక స్థానాలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండిఅని కోరారు.





# సూరారం గ్రామంలో నూతన బోరు ప్రారంభం

**నేషనలిస్ట్ వాయిస్ /చిన్నశంకరంపేట ఫిబ్రవరి 8**

చిన్నశంకరంపేట మండలం సూరారం గ్రామంలో నీటి సమస్య నెలకొనడంతో శ్రీ నిత్య ఫీడ్ కంపెనీ యజమాన్యం సహకారంతో బోర్ మోటర్ ఆదివారం బిగించి ప్రారంభించారు.దీంతో గ్రామంలో నీటి సమస్య తీరడంతో గ్రామ సర్పంచ్ చిలుక నాగరాజు, పాలకవర్గం దాతకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిలుక నాగరాజు, ఉప సర్పంచ్ రావణ బోయిన మల్లేశం, వార్డు సభ్యులు చిన్న పెంటమ్మ యాదగిరి, సప్న ఆంజనేయులు, మహేందర్ బిక్షపతి, కవిత గోపాల్, యాదగిరి జ్యోతి, మైపాల్, సలావుద్దీన్, మాజీ ఉప సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.





## గెలుపు దిశగా దూసుకుపోతున్న బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి జవాజీ రామస్వామి

13వ వార్డులో కారు గుర్తు జోరు - ఊపందుకున్న ప్రచారం

**కల్వకుర్తి ఫిబ్రవరి 8 నేషనలిస్ట్ వాయిస్**

కల్వకుర్తి  మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ తరుపున మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి ఎడ్మ సత్యం, ఏడ్మ రాధిక బలపరిచిన 13వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి  జవాజి రామస్వామి నీ గెలిపించాలని ఈ సందర్భంగా అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారభేరి మోగించి ఇంటింటి ప్రచారంలో జోరుగా దూసుకుపోతున్న టిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి జవాజీ రామస్వామి. జోరుగా ఇంటింటి ప్రచారం బారి ర్యాలీ నిర్వహించి ప్రతి ఒక్కరి ఆశీర్వాదం ఇవ్వడం జరిగింది 13,వ వార్డు ప్రజల నుంచి ఎనలేని ప్రజాదరణ తో ప్రజలు ఆశీర్వదిస్తున్నారు ఎన్నికల ప్రచారాల్లో భాగంగా టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జు వైస్ మాజీ ఎంపీపీ గోవర్ధన్. సర్పంచ్ కృష్ణారెడ్డి మాజీ ఎంపీటీసీ మల్లేష్ బొల్లె ఈశ్వర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ భారీ ర్యాలీ నిర్వహించి మాట్లాడుతూ బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి కెసిఆర్ కు బహుమతి ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా  ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటు వంటి ఉత్త హామీలను నమ్మి మోసపోవద్దని మహిళలకు వివరించడం జరిగింది. మహిళలకు 2500, తులం బంగారం, నిరుద్యోగులకు 2లక్షల ఉద్యోగాలు విద్యార్థులకు విద్యా బరోసా, విద్యార్థినులకు స్కూటీలు, ధాన్యానికి బోనస్, గ్యాస్ సబ్సిడీ, రైతులకు రైతు భరోసా, రైతు రుణ మాఫీ, రైతు బీమా, ఆసరా పింఛన్లు, ఆటో కార్మికులకు బకాయిలు చెల్లించలేని కాంగ్రెస్ పార్టీకి బుద్ధిచెప్పలని 13వ వార్డు కౌన్సిలర్  ఈ సందర్భంగా అన్నారు. ఈ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో 19వ వార్డు జవాజీ రామస్వామి కల్వకుర్తి మండల జనరల్ సెక్రెటరీ దోక్క లింగమయ్య మార్చాల ఉపసర్పంచ్ ఎండి నిజాముద్దీన్ టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మహిళలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు



## 13వ వార్డులో దుమ్ము రేపుతున్న కారు ప్రచారం!

## - రవన్న విజయం ఖాయమంటున్న ప్రజలు!!

**సుల్తానాబాద్ ఫిబ్రవరి-08 నేషనలిస్ట్ వాయిస్**

మంచి మనసున్న రవన్నకే మా ఓటు అంటున్న పదమూడవ వార్డు ప్రజలు ఇరవై నాలుగు గంటలు అందుబాటులో ఉంటూ సేవ చేస్తానని  వార్డు బి ఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి ఉస్తం రవి పదమూడవ వార్డు బి ఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వుస్తెం రవన్న ప్రచారం దుమ్ము లేపుతున్నారు. భారీ ర్యాలీ నిర్వహిస్తూ తమదైన శైలిలో చేస్తున్న ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పడుతుండడంతో  వార్డులో రవన్న విజయం ఖాయంగా కనిపిస్తుంది. మంచి మనసున్న మహారాజు మన రవన్న అని ప్రజలు జేజేలు కొడుతున్నారు.మొట్టమొదటిసారిగా పోటీ చేస్తున్న ప్రజా నాయకుడు రవన్న గత పది సంవత్సరాలు ప్రజలకు చేసిన సేవలను గుర్తించి, ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించనున్నారన్న వార్తలు వినిపిస్తున్నాయి. ఈ సందర్భంగా కౌన్సిలర్ అభ్యర్థి రవన్న మాట్లాడుతూ ఈనెల పదకొండున జరగనున్న మున్సిపల్ కౌన్సిలర్ ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని, కోరారు.పోటీ ఏదైనా రవన్నదే విజయం ఖాయమన్న సాంకేతాలు ప్రజలలో బలంగా నాటుకు పోయాయి. ప్రజా సేవకుడిగా మనసున్న మహారాజుగా మంచి మనిషిగా రవన్నకు ప్రజలలో గుర్తింపు ఉంది. గతంలో తాను ప్రజలకు అందుబాటులో ఉండి చేసిన సేవలు నేడు కౌన్సిలర్ గా ఘ న విజయానికి నాంది పలుకుతాయని స్పష్టం చేస్తున్నారు..ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మొలుగూరి అంజయ్య గౌడ్, ఐత్ రాజ్ పల్లి సర్పంచ్ దీకొండ భూమేష్ , టిఆర్ఎస్ నాయకులు పురం రమణ,  వేయిగండ్ల నరేందర్, వడాల శేఖర్, తదితరులు పాల్గొన్నారు..



# 15వ వార్డ్ చకిలేల అలివేణి నాగరాజు ను గెలిపించండి

9 వ వార్డ్ లో కిన్నెర కవిత సతీష్ ను గెలిపించండి

బి ఆర్ ఎస్ యువ నాయకులు చకిలేల మణిరాజ్

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**తొర్రూరు ఫిబ్రవరి 08(నేషనలిస్ట్ వాయిస్)**

తొర్రూరు మున్సిపల్ ఎన్నికల్లో 15 వ వార్డ్ అభ్యర్థి గా చకిలేల అలివేణి నాగరాజు,9వ వార్డ్ అభ్యర్థి గా కిన్నెర కవిత సతీష్ లు బి ఆర్ఎస్ అభ్యర్థులు గా పోటీ చేస్తున్నారని  వారి కార్ గుర్తుకు ఓటు వేయాలని బి ఆర్ ఎస్ యువ నాయకులు చకిలేల మణిరాజ్ ఓటర్ల ను కోరినారు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కోరారు..వార్డ్ ప్రజల కు అందుబాటులో ఉంటూ అభివృద్ధి చేస్తూ జవాబుదారి తనంగా పని  చేస్తామని తెలిపినారు. గతంలో తొర్రూర్ గ్రామపంచాయతీగా ఉన్నప్పుడు రెండుసార్లు వార్డ్ మెంబర్గా చకిలేల .నాగరాజు అభివృద్ధి చేశాడని దానికి కారణం గరుగు బాయ్ డ్రైనేజీ కానీ పోయినసారి ఎన్నికలలో తొమ్మిదవ వార్డ్ నుంచి చకిలేల అలివేణి నాగరాజు అఖండ మెజారిటీతో గెలిచి వార్డు ఎంతో అభివృద్ధి చేశారని. తొమ్మిదో వార్డ్ 15వ వార్డు లో మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో ఇంటిగ్రేటెడ్ కూరగాయల మార్కెట్ మరియు ఫిష్ మార్కెట్. కలదు. తొమ్మిదో వార్డ్ 15వ వార్డు ప్రజలు విజ్ఞతతో ఆలోచించి పనిచేసే వ్యక్తులకు అందరికీ అందుబాటులో ఉండే చకిలేలా అలివేణి నాగరాజు, కిన్నెర కవిత సతీష్ ల ను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు.



# సీఎం కప్ రాష్ట్రస్థాయి చదరంగ పోటీకి ఎంపికైన క్రీడాకారులు

**సుల్తానాబాద్ ఫిబ్రవరి-08 నేషనలిస్ట్ వాయిస్**

పెద్దపల్లి పట్టణంలోని గాయత్రీ విద్యానికేతన్ పాఠశాలలో జరిగినటువంటి సీఎం కప్ జిల్లాస్థాయి చదరంగం పోటీ బాలికల విభాగంలో సుల్తానాబాద్ పట్టణానికి చెందిన దాసోహం ఆరాధ్య ప్రథమస్థానం సాధించగా,  ద్వితీయ స్థానం గెలుపొందిన చిప్ప విజ్ఞస, బాలుర విభాగంలో మంగళపల్లి విద్యాధర్ ప్రథమ స్థానం సాధించగా,ద్వితీయ స్థానంలో ముత్యాల వసుదేవ్  హైదరాబాదులో జరగనున్న రాష్ట్రస్థాయి సీఎం కప్ చదరంగ పోటీకి ఎంపికైనట్టు డి వై ఎస్ ఓ అక్కపాక సురేష్  తెలిపారు.ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డల శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడాకారులు చదరంగం ఆడటం వల్ల విద్యార్థులకు మేధాశక్తి పెరిగి, సెల్ ఫోన్లకు ఆకర్షితులు కాకుండా ఉంటారని, క్రీడాకారులు క్రీడల్లో రాణించాలని గెలుపొందిన విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో డి వై ఎస్ ఓ అక్కపాక సురేష్, పెద్దపల్లి జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గడ్డాల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బొబ్బిలి శ్యామ్, ఓదెల మండల అధ్యక్షుడు ముత్యాల నాగరాజు, పెద్దపల్లి చెస్ అకాడమీ ఆర్గనైజ్ సెక్రెటరీ కే యం సూరజ్ బాన్ సింగ్ పాల్గొన్నారు..




# వామ్మో పెద్దపులి సంచారం

- హుస్నాబాద్ నియోజికవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖ హెచ్చరిక

**హుస్నాబాద్ ఫిబ్రవరి 08 నేషనలిస్ట్ వాయిస్**

నియోజకవర్గంలో వివిధ మండలాలలో చిగురుమామిడి, కోహెడ మండలంలో పెద్దపులి సంచారం వార్త ఇప్పుడు చిగురు మామిడి  మండలం స్థానిక గ్రామాలను వణికించేస్తోంది.కొద్దిరోజుల క్రితం సిద్దిపేట ప్రాంతం నుంచి జనగాం వైపు వెళ్లిన పెద్దపులి, మళ్లీ అదే మార్గంలో వెనుతిరిగి ప్రస్తుతం కోహెడ సమీప అటవీ ప్రాంతంలో తిష్టవేసినట్లు అటవీ శాఖ అధికారులు గుర్తించారు. పులి కదలికలు చిగురుమామిడి మండల సరి హద్దులకు చేరువలో ఉండటంతో యంత్రాంగం అప్రమత్తమైంది. మండలం లోని అన్ని గ్రామాల ప్రజలు రానున్న రెండు రోజుల పాటు అత్యంత జాగ్రత్తగా ఉండాలని,అత్యవసరమైతే తప్ప నిర్మానుష్య ప్రాంతాలకు వెళ్ల కూడదని అధికారులు గట్టిగా హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా రైతులు పొలాల వద్దకు వెళ్లేటప్పుడు, పశువుల కాపరులు అడవి ప్రాంతాలకు వెళ్లేటప్పుడు ఒంటరిగా కాకుండా గుంపులుగా వెళ్లాలని అటవీ శాఖ సూచిస్తోంది.గ్రామాల్లో రాత్రి వేళల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అటవీ శాఖ అధికారులు ఇచ్చే సూచనలను ప్రతి ఒక్కరూ పాటించాలని కోరుతున్నారు. మీ ప్రాంతంలో ఎక్కడైనా పులి అడుగుజాడలు కనిపించినా లేదా పశువులపై దాడి జరిగినట్లు గమనించినా ఏమాత్రం ఆలస్యం చేయకుండా అటవీ శాఖ వారి సెల్ నెంబర్ 92477 40525 కు వెంటనే సమాచారం అందించాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజలు భయాందోళన చెందకుండా అప్రమత్తంగా ఉండి అధికారులకు సహకరించాలని కోరారు.



# ఆమనగల్ మున్సిపాలిటీ ఐదో వార్డులో ప్రచారం చేసిన కల్వకుర్తి శాసనసభ్యులు

కసిరెడ్డి నారాయణరెడ్డి  పి జి ఆర్ కూతురు విజయరెడ్డి

5వ వార్డు ఇంచార్జ్ తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకురి ప్రభాకర్ రెడ్డి

**నాగర్ కర్నూల్ , ఫిబ్రవరి 08, నేషనలిస్ట్ వాయిస్**

ఆమన్ గల్ మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం 5 వ వార్డుల్లో కల్వకుర్తి శాసనసభ్యులు అభివృద్ధి ప్రదాత కసిరెడ్డి నారాయణరెడ్డి పర్యటించారు ఆమన్ గల్ మున్సిపాలిటీ . 5 వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వగ్గు మహేష్ ని ఈ నెల 11న జరిగే ఎన్నికల్లో ప్రజలందరూ ' చేయి' గుర్తుకు ఓటు వేసిలి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వగ్గు మహేష్ నీ భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు .  అనంతరం బైక్ ర్యాలీలో పాల్గొన్నారు ఆమనగల్ మున్సిపాలిటీ అభివృద్ధికి మేం కట్టుబడి ఉన్నాం అనీ . ఇప్పటికే 63 కోట్లతో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయి మన అభ్యర్థులు గెలిస్తేనే  రాష్ట్ర నిధులతో ఆమనగల్ మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీ గా 'గా మార్చుకోగలం.అనీ ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డిలి కోరారు .అభివృద్ధి కొనసాగాలంటే అధికార పార్టీ అభ్యర్థులకే మీ ఓటు వేయండి.జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్  కసిరెడ్డి నారాయణ రెడ్డి గారి నాయకత్వం వర్ధిల్లాలి





# తనదైన శైలిలో ప్రచార నిర్వహిస్తున్న 5 వ వార్డు అభ్యర్థి: కాట్రోత్ సుగుణ

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు మండలం ఫిబ్రవరి 8**

మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా నల్లగొండ జిల్లా చండూర్ మున్సిపల్ కేంద్రంలో ఐదో వార్డు సిపిఐ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కాట్రోత్ సుగుణ తనదైన శైలిలో ఇంటింటా ప్రచారంలో భాగంగా ఆదివారం చేనేత కుటుంబంలో చెరక (రాట్నం) తిప్పుతూ,కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులు గురించి వివరిస్తూ ప్రచారంలో ముందుకు సాగారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్  కోడి వెంకన్న,అనంత చంద్రశేఖర్ గౌడ్ మిత్రపక్షాలైన సిపిఐ,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రచార నిర్వహించారు.



# 2వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి వాసు  విస్తృత ప్రచారం

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు మండలం ఫిబ్రవరి 08**

నల్గొండ జిల్లా చండూరు మున్సిపాలిటీలో జరుగుతున్న పుర ఎన్నికల నేపథ్యంలో రెండవ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బుషిపాక వాసు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పుర పీఠం అభ్యర్థి డాక్టర్ కోడి శ్రీనివాసులు పాల్గొని పార్టీ శ్రేణులు,కార్యకర్తలకు ఉత్సాహం నింపారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఇంటింటా వెళ్లి ఓటర్లను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ, కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు.ప్రచారంలో బుషిపాక వాసు మాట్లాడుతూ,చిన్న వయసులోనే తనపై నమ్మకం ఉంచి కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసే అవకాశం కల్పించిన స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనకు లభించిన ఈ అవకాశాన్ని ప్రజల సేవకే అంకితం చేస్తానని చెప్పారు.వార్డులోని ప్రతి ఒక్కరూ చేయి గుర్తుకి ఓటు వేసి తనను ఆశీర్వదించాలని కోరిన వాసు,గెలుపు సాధిస్తే వార్డు అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తానని, ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.



# సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణం ను సుందరంగా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తా!!

## - అడిగిన అన్ని పనులు ఇవ్వకుంటే నిలదీయండి!

## - ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు






**సుల్తానాబాద్ ఫిబ్రవరి-08 నేషనలిస్ట్ వాయిస్**

మున్సిపల్ ను కోట్లాది రూపాయలతో అద్భుత నగరంగా తీర్చిదిదెందుకు కృషి చేస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలోని పదవ వార్డు అభ్యర్థి అంతటి పుష్పలత ఐద వార్డ్ అభ్యర్థి గరిగే శోభారాణి శ్రీనివాస్ తొమ్మిదవ వార్డు తొర్రికొండ ప్రభాకర్, ఎనిమిద వార్డు అభ్యర్థి చింతల రాజు, ఆరవ వార్డు భాకం సాయికిరణ్, వార్డు ఈర్ల స్వరూప సదానందం,లు కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన రెండు సంవత్సరాల కాలంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అద్భుత పాలనను అందిస్తున్నారని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు ఐదు వందల రూపాయలకు గ్యాస్ సిలిండర్ ఐదు లక్షల ఆరోగ్యశ్రీ పది లక్షలకు పెంచారని రైతు రుణమాఫీ సన్న వడ్లకు బోనస్, ఇందిరమ్మ గృహాలు, రేషన్ కార్డులు, ఉచిత కరెంటు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని అన్నారు. తొమ్మిది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ప్రజలకు చేసింది శు న్యమని పెద్దపల్లి నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో బ్రష్టు పట్టించారని సుల్తానాబాద్ మండలం పై సవతి తల్లి ప్రేమను చూపారని గత పాలకులు కేవలం ఆస్తులు సంపాదించుకునేందుకే అధికారంలోకి వచ్చారని. తాను అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల కాలంలోనే ప్రజల కోరిక మేరకు నియోజకవర్గంలో వెయ్యి కోట్లతో అన్ని రకాల అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్న తెలిపారు. సిసి రోడ్లు డ్రైనేజీలు తోపాటు మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నానని కుల సంఘాల భవనాలను అందిస్తూ ప్రతి కులానికి ప్రాధాన్యతను ఇస్తున్నామన్నారు. బోర్లు లేని ప్రదేశాలలో బోర్లను వేయించడం జరుగుతుందన్నారు. సుల్తానాబాద్ చెరువు తోపాటు గాంధీనగర్ లోని బ్రాహ్మణుల కుంట తొమ్మిదవ వార్డు లోని కుంటలను బతుకమ్మ ఘాటుగా తీర్చిదిద్దామని హామీ ఇచ్చారు. చెరువును అద్భుతంగా మరచి సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేసి ప్రజలు సాయంత్రం వేళల్లో ఉల్లాసంగా గడిపే విధంగా అద్భుతంగా నగరంగా మారుస్తామని అన్నారు. అభివృద్ధి నిరంతర ప్రక్రియగా ముందుకు సాగుతామని, సుల్తానాబాద్ పట్టణం నిరంతర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, ఇప్పటికే సుల్తానాబాద్ పట్టణాన్ని రెండు సంవత్సరాల కాలంలో ఇరవై కోట్లతో అభివృద్ధి చేశామని పదిహేను కోట్లు టెండర్లు పిలిచి పనులు జరుగుతు న్నాయని, స్పష్టం చేశారు. పెద్ద చెరువును ఎనిమిది కోట్ల యాభై లక్షలతో మినీ ట్యాంక్ బండ్ గా ఏర్పాటు చేస్తామని ఐబి పాత భవనాన్ని కూల్చివేసి నాలుగు కోట్లతో నూతన భవనాన్ని నిర్మాణం చేస్తామని ప్రకటించారు. తెలంగాణ చౌరస్తా నుండి గట్టపల్లి క్రాసింగ్ వరకు ఏడు కోట్ల యాభై లక్షలు తో సెంట్రల్ లైటింగ్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఇసుకను తొమ్మిది వందల రూపాయలకు అందిస్తున్నామన్నారు. సుల్తానాబాద్ పట్టణంలో దాదాపు రెండు వందల కి పైగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి నిరుపేదలను ఆదుకున్నామని తెలిపారు. సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పదిహేను వార్డ్ ల కౌన్సిలర్లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభివృద్ధికి బాటలు వేయాలని అన్నారు. ఉచిత కరెంటును అందించిన ఘనత తమదేనన్నారు. భవిష్యత్తులో ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని ఒక్క ఇల్లు ఉన్న అక్కడి వరకు సిసి రోడ్డు వేసి తీరుతామని కమ్యూనిటీ కాళ్లతోపాటు కుల సంఘ భవనాలకు ప్రహరీ నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. మున్సిపల్ ఎన్నికలు అయినా అనంతరం ఎక్కడెక్కడ మంచినీటి సమస్య ఉందో అక్కడక్కడ బోర్లు వేయించి సమస్యను పరిష్కరించేలా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్ మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు తొమ్మిదవ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి తొర్రికొండ ప్రభాకర్, పదవ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి అంతటి పుష్పలత, ఐదో వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి జరిగే శోభారాణి శ్రీనివాస్, ఆయిల రమేష్, శ్రీగిరి శ్రీనివాస్, ఆరవ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి బాకం సాయికుమార్, కల్లెపెల్లి జానీ, లతోపాటు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మహిళలు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ అధికారుల స్పందనతో వెలిగిన వీధి దీపాలు

**నెక్కొండ 08 ఫిబ్రవరి నేషనలిస్ట్ వాయిస్**



మండలంలోని రామన్న కుంట తండ గ్రామ పంచాయతీలోని విధి దీపాలు నిరంతరం వెలగడం, లో వోల్టేజ్ సమస్య ఉండడంతో గ్రామ సర్పంచ్ రేణుక వీరన్న విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి యుద్ధ ప్రతిపాదికన చర్యలు చేపట్టి గ్రామంలోని వీధి దీపాలకు ఆన్ ఆఫ్ స్విచ్ ల కోసం నూతనంగా స్తంభాలను ఏర్పాటు చేసి లో వోల్టేజ్ సమస్యను తగ్గించి విద్యుత్ సరఫరాను మెరుగుపరిచారు. ఇకపై నాణ్యమైన విద్యుత్ సరఫరా, లోవోల్టేజీ సమస్య ఉండదని విద్యుత్ శాఖ అధికారులు తెలియజేశారు. ఈ సందర్భంగా సమాచారం అందిన వెంటనే యుద్ధ ప్రతిపాదికన చర్యలు చేపట్టిన విద్య శాఖ అధికారులకు సర్పంచ్ రేణుక వీరన్న మరియు గ్రామ ప్రజలు హర్ష వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు.

# కౌసల్య కాలనీలో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

### నూతన కమిటీకి సూచించిన రమణి మాల్యాల

### తమ గెలుపుకు సహకరించిన రమణి మల్యాలకు నూతన కమిటీ సన్మానం

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 8(నేషనలిస్ట్ వాయిస్):**

బాచుపల్లి పరిధిలో గల కౌసల్య కాలనీలో ఆదివారం రసవత్తరంగా జనరల్ బాడీ ఎన్నిక జరిగింది. ఈ ఎన్నికలో 36 ఓట్లు ఆధిక్యంతో వట్టిపల్లి రవీంద్ర రెడ్డి అధ్యక్షుడుగా విజయం సాధించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు కౌసల్య కాలనీ సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తూ కాలనీవాసుల సమస్యలు పరిష్కారం కోసం ఎల్లప్పుడూ ముందు ఉండే ఆశాజ్యోతి ఉమెన్ నెట్వర్క్ ప్రెసిడెంట్ రమణి మాల్యాల సహకారంతోనే విజయం సాధించామని తెలిపారు. తాము విజయం సాధించిన సందర్భంగా ఆశాజ్యోతి ఉమెన్ నెట్వర్క్ ప్రెసిడెంట్ రమణి మాల్యాలను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన కమిటీ వారికి శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. నూతన కమిటీకి అభినందనలు తెలిపిన రమణి మాల్యాల మాట్లాడుతూ కాలనీలో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి అని, అవినీతికి ఆస్కారం లేకుండా కాలనీ అభివృద్ధికి కట్టుబడి పనిచేయాలి అని వారికి సూచించారు. కొత్తగా కొలువుదీరిన కౌసల్య కాలనీ జనరల్ బాడీ సభ్యులకు ప్రత్యేక శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతన కమిటీ అధ్యక్షులు వట్టిపల్లి రవీందర్ రెడ్డి,జనరల్ బాడీ సభ్యులు కాలనీ వాసులు పాల్గొన్నారు.



# రుద్ర గ్రంథం ఆవిష్కరించిన మెగాస్టార్ చిరంజీవి

**వరంగల్ ప్రజసాక్షి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 8.**

శివ పురాణం పై యువతకు అవగాహన కల్పించాలని దేవాదాయ మరియు అడవి శాఖ మంత్రి. కొండ సురేఖ. మాజీ ఎమ్మెల్సీ కొండ మురళీధర్ రావు గార్ల కూతురు శ్రీమతి కొండ సుష్మిత పటేల్ రాసిన రుద్ర పుస్తకము ను ఆవిష్కరించిన మెగాస్టార్ చిరంజీవి. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ చిన్న వయసులో మంచి సందేశాత్మకమైన పుస్తకాన్ని రచించడం అభినందనీయమని. ఇప్పుడు రచించిన రుద్ర గ్రంథం మేకాక భవిష్యత్తులో మరిన్ని రచనలు చేయాలని కొండ సుస్మిత పటేల్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొండ సురేఖ పాల్గొన్నారు.

# విజయం వైపు దూసుకు పోతున్నా 11వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కనుక రామ్ పర్వతాలు!

### - అభివృద్ధికి పట్టం కట్టి ఆశీర్వదించి... - భారీ మెజార్టీతో గెలిపించండి

**కల్వకుర్తి ఫిబ్రవరి 8 నేషనలిస్ట్ వాయిస్**

కల్వకుర్తి మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మున్సిపల్ చైర్మన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ లు బలపరిచిన. కాంగ్రెస్ పార్టీ 11వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి కనుక రామ్ పర్వతాలు అభ్యర్థిగా నిర్ణయించిన తర్వాత ఇంటింటి ప్రచారంలో గెలుపే లక్ష్యంగా విజయం వైపు అడుగులు వేస్తూ ప్రజల సమస్యలు తెలిసిన వ్యక్తి అని వార్డు సభ్యులు అడు గడుగున కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను తెలుసుకొని ఉత్సాహంగా ముందుకు వస్తున్న కాలనీవాసులు ఇంటింటి ప్రచారంలో భాగంగా కౌన్సిలర్ అభ్యర్థి కనుక రాంపర్వతాలు మాట్లాడుతూ నేను గతంలో ఎంపీటీసీగా పనిచేసిన అనుభవం ఉంది రాజకీయంలో అనుభవం ఉన్న వ్యక్తిగా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని కాలనీ లో సమస్యలు మరి ముఖ్యంగా సిసి రోడ్లు డ్రైనేజీలు అవసరం చాలా ఉన్నాయి అభివృద్ధికి సహకరించి కసిరెడ్డి నారాయణరెడ్డి మన కల్వకుర్తిలో సిసి రోడ్లు డ్రైనేజీలు 70 కోట్ల రూపాయలతో అనేక రకాల పథకాలు ఇందిరమ్మ ఇండ్ల ద్వారా మేలు జరిగిందని మలక మన కాలనీకి కావలసిన ప్రతి పనిని చేసుకోవడానికి వీలుంటుందని తెలియజేశారు 11వ వార్డు సభ్యునిగా మీరందరూ స్పందించి చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. మీడియాతో మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు వివరించారు. "చేతి గుర్తుకు ఓటు వేస్తే జీవితాంతం సేవ చేస్తానని ప్రజలకు హృదయపూర్వక అభ్యర్థన చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మీడియా వారియర్స్మహిళలు,కాలనీవాసులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# నియోజకవర్గ ఖోఖో పోటీలో ద్వారక బాలికల ప్రతిభ

**దండేపల్లి పిబ్రవరి-08(నేషనలిస్ట్ వాయిస్)**

సీఎం కప్ నియోజకవర్గస్థాయి ఖోఖో పోటీలో దండేపల్లి మండలం ద్వారక బాలికలు ప్రథమ స్థానం సాధించి జిల్లా పోటీలకు ఎంపికైనట్లు మండల విద్యాధికారి రాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిన్న నరసయ్య, వ్యాయామ ఉపాధ్యాయురాలు ప్రీతి వెల్లడించారు... మంచిర్యాలలో జరిగిన పోటీలో బాలికలు ప్రథమ స్థానం సాధించగా వీరికి జిల్లా యువజన అధికారి హనుమంత రెడ్డి కప్ అందజేశారు.... కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు రోజీ వరకుమారి, రవి, శ్రీనివాస్ పాల్గొన్నారు...



# మీ కొడుకుగా మీ ముందుకు వస్తున్న నన్ను ఆశీర్వదించండి

### 16వ వార్డు అద్భుతంగా అభివృద్ధి చేసి చూపిస్తా

### 16వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి ఊరి హరికృష్ణ

**కొల్లాపూర్ నియోజక వర్గం నేషనలిస్ట్ వాయిస్**

కొల్లాపూర్ మున్సిపల్ పరిధిలో టిఆర్ఎస్ పార్టీ తరపున మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి బలపరిచిన 16వ వార్డ్ అభ్యర్థి ఊరి హరికృష్ణ ఇంటింటి ప్రచారం చేస్తూ 16వ వార్డు లో టిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలతో, కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఊరి హరికృష్ణ ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని 16వ వార్డ్ ఓటర్లను కోరారు. అత్యధిక ఓట్లు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ జోరుగా ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది. ఓటర్లు ఊరి హరికృష్ణ కు జై కొడుతూ టిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటేస్తామని 16వ వార్డు ఓటర్లు హామీ ఇస్తున్నారు. అభ్యర్థి ఊరి హరికృష్ణ మాట్లాడుతూ 20 సంవత్సరాల నుండి కొల్లాపూర్ లో ప్రజా జీవితంలో ఉన్నానని 16వ వార్డు అభివృద్ధికి తోడ్పటు అందిస్తానని, ఇప్పుడు ప్రత్యక్ష రాజకీయాలలోకి వచ్చానని 16వ వార్డ్ అభివృద్ధి తమ ధ్యేయమని, 16వ వార్డ్ అభివృద్ధి కొరకు ఎవరితోనైనా పోరాడతానని, ప్రజల అభివృద్ధి కోసం వార్డు అభివృద్ధి కోసం, పాటు పడతానని ప్రజలకు వాగ్దానం చేసారు. 16వ వార్డు ప్రజలు ఎవరికి ఎప్పుడు ఏ కష్టం, ఏ ఆపద వచ్చిన వచ్చి ప్రత్యక్షంగా కలుస్తానని మీ సమస్యల పరిష్కారం కోసం ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని 16వ వార్డు సభ్యులకు ఊరి హరికృష్ణ హామీ ఇచ్చారు. టిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీ తో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో 16వ వార్డు అభ్యర్థి ఉరి హరికృష్ణ, వార్డు ఇంచార్జ్ ప్రజా ప్రతినిధులు, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఈ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.




# మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు - చెరుకుపల్లి నరేందర్

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్ ,ఫిబ్రవరి 8.**

బయ్యారం మండలానికి చెందిన ఇల్లందు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెరుకుపల్లి నరేందర్ ఇల్లందు మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 23వ వార్డు కౌన్సలర్ కొండపల్లి సరిత గెలుపు కోసం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ఓటర్లు హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో నాశబోయిన గణేష్, రావుల సందీప్, రాయల సాయి కుమార్, నిమ్మల అఖిల్ తదితరులు పాల్గొన్నారు.



## వెన్న చర్ల గ్రామములో శివ స్వాముల పడిపూజ కార్యక్రమం

అన్నదాన కార్యక్రమం దాత మాజీ ఎంపీపీ

పెద్దకొత్తపల్లి మండలం మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్

**నాగర్ కర్నూల్ , ఫిబ్రవరి 08, నేషనలిస్ట్ వాయిస్**



పెద్దకొత్తపల్లి మండలం :: వెన్న చర్ల గ్రామములో శివ స్వాముల పడిపూజ మరియు అన్నదాన కార్యక్రమమం దాత మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ గారు ముఖ్య అతిథిగా హాజరై శివలింగంకి మరియు నందీశ్వరునికి పాలాభిషేకంతో పూజ నిర్వహించి భక్త మహాశయులందరికీ ముందుగా మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.అలాగే మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ గారిని శివ స్వాముల ఆధ్వర్యంలో పూలమాల శాలువతో సన్మానించి, శివపార్వతుల వారి ముఖచిత్ర పటాన్ని వారికి బహుమానంగా ఇవ్వడం జరిగింది. జరిగింది. అలాగే వారితో పాటుగా గ్రామ ప్రథమ పౌరురాలు సర్పంచ్ శ్రీమతి సూర్యనారాయణమ్మ, జొన్నల బోగూడ గ్రామ సర్పంచ్ ఆది ధర్మేందర్, కొత్తపేట సర్పంచ్ మానస రాకేష్, నారాయణ పల్లి సర్పంచ్ బారివాములు, గ్రామ ఉప సర్పంచ్ బై రాముడు, గ్రామ మాజీ ఎంపీటీసీ డి రవికుమార్ వార్డు మెంబర్స్ వంగూరి చెన్నమ్మ రామకృష్ణ దేవరపాగా మంజుల దేవరాజు ఓర్సు నాగమ్మ చిన్న సుల్తాన్, ఇమామ్ గౌడ్ నరేంద్ర చారి గోరెంట్ల సుధాకర్, నచ్చకపోతేండ్ల మల్లేష్, స్వాములు జట్టు కురుమయ్య స్వామి కటిక శివాజీ స్వామి కన్యస్వాములు శివ స్వాములు గ్రామ మహిళలు భక్తులు తదితరులు పాల్గొని పూజ నిర్వహించి దిగ్విజయంగా ముగిసింది.



## మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బయ్యారం బిఆర్ఎస్ నాయకులు

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్ ,ఫిబ్రవరి 8.**

బయ్యారం మండల బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు అజ్మీరా కల్పన సునీల్ నాయక్ ఆధ్వర్యంలో మరిపెడ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన 8వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థినిగా పోటీ చేస్తున్న బానోత్ శిరీష నరేష్ కారు గుర్తుకు ఓటును వేసి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కోరుతూ ఆదివారం మరిపెడ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ ఎనుముల రాకేష్ రెడ్డి,మహబూబాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ నవీన్ రావులతో కలిసి ఇంటింటి ప్రచారంతో పాటు మహా ర్యాలీలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేసిన బయ్యారం మండల బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు అజ్మీర కల్పనా సునీల్ నాయక్,నీలారపు సంపత్ యాదవ్, రచ్చ చంద్రమౌళి,చందు సందీప్ యాదవ్,భూతం సంపత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## జక్కుల రాజుకు ప్రతిష్టాత్మక 'వెడ్డింగ్ బెస్ట్ ఫోటోగ్రఫీ' జాతీయ అవార్డు

**దండేపల్లి పిబ్రవరి-08(నేషనలిస్ట్ వాయిస్)**

మంచిర్యాల :ఫోటోగ్రఫీ రంగంలో విశేష ప్రతిభ కనబరుస్తున్న మంచిర్యాల జిల్లాకు చెందిన ఉమా యాడ్స్ అధినేత జక్కుల రాజు జాతీయ స్థాయి అవార్డును అందుకున్నారు. దేశంలోనే అతిపెద్ద ఫోటోగ్రఫీ బిజినెస్ నెట్వర్క్ అయిన 'ఫోటో ఫినా ఎక్స్పో' ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్లో నిర్వహించిన "ఫోటో పరివార్ ఇండియన్ వెడ్డింగ్ ఫోటోగ్రఫీ అవార్డ్స్ -2026" వేడుకల్లో ఆయనకు ఈ గౌరవం దక్కింది. నగరంలోని ఎల్బీనగర్ కే.బీ.ఆర్ (ఖ.దీ.=) కన్వెన్షన్ సెంటర్లో అత్యంత వైభవంగా జరిగిన ఈ కార్యక్రమంలో, ప్రముఖ సినీ నిర్మాత భరద్వాజ్ ముఖ్య అతిథిగా విచ్చేసి జక్కుల రాజుకు 'వెడ్డింగ్ బెస్ట్ ఫోటోగ్రఫీ' అవార్డును ప్రదానం చేశారు.ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ.. ఆధునిక కాలంలో వెడ్డింగ్ ఫోటోగ్రఫీ ఒక కళగా మారిందని, సాంకేతికతను వాడుకుంటూ సృజనాత్మకమైన చిత్రాలను అందించడంలో జక్కుల రాజు చూపుతున్న ప్రతిభఅభినందనీయమని కొనియాడారు. మంచిర్యాల వంటి ప్రాంతం నుండి వచ్చి జాతీయ స్థాయి అవార్డును గెలుచుకోవడం జిల్లాకే గర్వకారణమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఫోటో టెక్ అభిమన్యు రెడ్డి, ఎడిట్ పాయింట్ రమేష్, రాపర్తి శ్రీనివాస్ గౌడ్, కలర్ సతీష్, మఖిత్ బేగ్, వేణు, ఫోటోగ్రఫీ రంగానికి చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. అవార్డు గ్రహీత జక్కుల రాజుకు జిల్లాలోని ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు, మిత్రులు, శ్రేయోభిలాషులు అభినందనలు తెలియజేశారు.



# ఇరవై ఏళ్లుగా ఎన్నికలే లేని మణుగూరు

## మున్సిపాలిటీగా ఉన్నా ప్రజాస్వామ్యం దూరం

**పినపాక ప్రతినిధి, ఫిబ్రవరి 08, (నేషనలిస్ట్ వాయిస్):**

తెలంగాణ రాష్ట్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పట్టణం ఇరవై ఏళ్లుగా ఎన్నికలు లేకుండా కొనసాగుతోంది. 200405లో మున్సిపాలిటీగా ప్రకటించినప్పటికీ, ఇప్పటి వరకు ఒక్కసారి కూడా మున్సిపల్ ఎన్నికలు నిర్వహించకపోవడం పట్ల స్థానికుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. మణుగూరు మున్సిపాలిటీగా ఏర్పడిన తరువాత నుంచి మున్సిపల్ కౌన్సిల్, వార్డు సభ్యులు, ప్రజా ప్రతినిధులు లేకుండానే పాలన సాగుతోంది. దీంతో ప్రజలకు నేరుగా సమస్యలు చెప్పుకునే అవకాశం లేకుండా పోయిందని స్థానికులు వాపోతున్నారు.

**రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికలు**

**మణుగూరుకు మినహాయింపా?**

ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికలు జరుగుతున్నాయి. మణుగూరుకు సమీపంలోని భద్రాచలంలో కూడా ఏళ్ల తరబడి కోర్టు కేసుల కారణంగా పంచాయతీ ఎన్నికలు నిలిచిపోయాయి. అయితే ఇటీవల కోర్టు కేసుల నుంచి బయటపడి, దాదాపు 20 సంవత్సరాల తరువాత అక్కడ ఎన్నికలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో"భద్రాచలానికి సాధ్యమైన ఎన్నికలు మణుగూరుకు ఎందుకు జరగడం లేదు?"

**అన్న ప్రశ్న ప్రజల్లో వినిపిస్తోంది.**

**హైకోర్టు కేసులు స్పష్టత లేని పాలన**

మణుగూరు మున్సిపాలిటీ ఏర్పాటుపై కొంతమంది హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. మణుగూరు షెడ్యూల్డ్ ఏరియా పరిధిలోకి వస్తుందని, అందువల్ల మున్సిపాలిటీ చట్టం వర్తించదని వారు వాదించారు.ఈ కేసుల కారణంగా ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోక పోవడంతో, మున్సిపాలిటీని రద్దు చేయలేదు పంచాయతీగా కూడా మార్చలేదుఎన్నికలు మాత్రం నిర్వహించలేదు దీంతో మణుగూరు పట్టణం మధ్యలోనే నిలిచిపోయిన పరిపాలనా వ్యవస్థగా మారిందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**1/70 యాక్ట్‌పై గందరగోళం**

షెడ్యూల్డ్ ఏరియాల్లో వర్తించే 1/70 యాక్ట్ కారణంగా మణుగూరులో పాలనా స్పష్టత లేకుండా పోయిందని తెలుస్తోంది. ఒకవైపు మున్సిపాలిటీగా కొనసాగిస్తుండగా, మరోవైపు షెడ్యూల్డ్ ఏరియా నిబంధనలు వర్తిస్తాయా లేదా అన్నదానిపై ప్రభుత్వం నుంచి స్పష్టమైన ప్రకటన లేకపోవడం సమస్యను మరింత క్లిష్టంగా మారుస్తోంది.ఆస్తుల సమస్యలు, రికార్డుల గందరగోళంఎన్నికలు లేకపోవడం వల్ల పట్టణంలో అనేక సమస్యలు పేరుకుపోయాయి. ఇళ్ల నెంబర్లు మారకపోవడం, ఆస్తుల రికార్డులు అప్డేట్ కాకపోవడం వంటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు. చనిపోయిన వ్యక్తుల పేర్ల మీదే ఇప్పటికీ ఇళ్ల రికార్డులు ఉండటంతో, వారసులకు




హక్కులు దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "ఎన్నికైన పాలక మండలి లేకపోవడంతో బాధ్యత తీసుకునే ప్రజా ప్రతినిధులు లేరు. అధికారులు ఉన్నా జవాబుదారీ కనిపించడం లేదు" అని పలువురు పేర్కొన్నారు.

**ప్రజల ప్రశ్నలు**

మణుగూరు ప్రజలు పలు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. మేము పన్నులు కడుతున్నాం కదా? మాకు ఓటు హక్కు ఉన్నా పాలన హక్కు ఎందుకు లేదు?

**ఇది రాజ్యాంగ విరుద్ధం కాదా?**

ఈ ప్రశ్నలకు ఇప్పటి వరకు ప్రభుత్వం గానీ, అధికారులు గానీ స్పష్టమైన సమాధానం ఇవ్వలేదని వారు ఆరోపిస్తున్నారు.

**ఎన్నికలు లేకపోతే అభివృద్ధి ఎలా?**

ఎన్నికలు లేకపోవడం వల్ల అభివృద్ధి పనులకు ప్రాధాన్యత లేకుండా పోతుందని, నిధులపై ప్రజల నియంత్రణ ఉండదని, అవినీతిని ప్రశ్నించే అవకాశం కూడా ఉండదని స్థానికులు అభిప్రాయ పడుతున్నారు. ఇది కేవలం పరిపాలనా లోపం కాదని, ప్రజాస్వామ్యంపై ప్రభావం చూపుతున్న అంశమని వారు అంటున్నారు.

**తక్షణ పరిష్కారం కోరుతున్న ప్రజలు**

మణుగూరు ప్రజలు అధికారం కాదు, హక్కు మాత్రమే కోరుతున్నారు. కోర్టు కేసులు త్వరగా పరిష్కరించి, మణుగూరును మున్సిపాలిటీగా కొనసాగిస్తే వెంటనే ఎన్నికలు నిర్వహించాలని, లేదంటే పంచాయతీగా మార్చి ప్రజా ప్రతినిధులను ఎన్నుకునే అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ అంశంపై ప్రభుత్వం తక్షణమే స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# మార్పు మనతోనే మొదలు..

# మన ఓటు పుట్టపాగ రాముడు అన్న కే

పార్టీ జెండాలు కాదు..

వార్డ్ అభివృద్ధి ముఖ్యం!

అర్ధరాత్రి పిలిచినా

అందుబాటులో ఉండే గుణం!

10వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి

పుట్టపాగ రాముడు

**కొల్లాపూర్ నియోజక వర్గం నేషనలిస్ట్ వాయిస్**

మున్సిపల్ ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా పదో వార్డులో కౌన్సిలర్ అభ్యర్థి పుట్టపాగ రాముడు విస్తృత ప్రచారం కార్యకర్తల మధ్య నిర్వహించారు. ప్రతి మహిళ ప్రతి ఒక్క యువకులు ఆదరిస్తూ ఆశీర్వదిస్తున్న తీరు చూస్తే వర్ణాతితం ఎంతో సంతోషము అత్యధిక ఓట్లతో గెలుపు వాతావరణం లో కన్పిస్తుంది. నిరంతరం ప్రజల మధ్యే ఉండే వ్యక్తి. యువతకు స్ఫూర్తినిచ్చే క్రమశిక్షణ. వార్డ్ సమస్యలపై స్పష్టమైన విజన్. పార్టీ రాజకీయాలకు అతీతమైన అభివృద్ధి. 10వ వార్డ్ ఉన్న ప్రతి ఒకరిని కుటుంబ సభ్యులు లాగా కలుపుకుపోయే వ్యక్తిత్వం కలిగిన వ్యక్తితో, ధైర్యంతో ఉండే మనస్తత్వం, 10వ వార్డ్ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అలాగే 10వ వార్డ్ అభివృద్ధి చేయాలని సంకల్పంతో, పుట్టిన గల్లి నన్ను 10వ వార్డ్ అభ్యర్థి పుట్టపాగ రాముడు గారిని ప్రజలు ప్రతి ఒక్కరు గడప గడప నన్ను గుర్తుపడతారని, కష్టపడే వ్యక్తి అని, నమ్మకంతో 10వ వార్డ్ ప్రజలు మన గల్లీ బిడ్డని గెలిపిద్దాం - 10వ వార్డ్ అభివృద్ధి చేసుకుందాం గెలిపించుకుందాం! నినాదంతో ముందుకు వెళుతున్న 10వ వార్డు మహిళలు ప్రజలు యువకులు. ఈ కార్యక్రమంలో 10వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పుట్టపాగ రాముడు, వార్డు ఇన్చార్జి కాటం జంబులయ్య, మాజీ ఎంపీటీసీ శంకర్ నాయక్, మాజీ ప్రజా ప్రతినిధులు, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## జాతర ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

**వెలుగు ఫిబ్రవరి08 (నేషనలిస్ట్ వాయిస్)**

జగిత్యాల జిల్లా వెల్గటూరు మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో వెలసిన శ్రీ స్వయంభూ కట్ట రాజరాజేశ్వర స్వామి దేవాలయ మహాశివరాత్రి ఉత్సవాల గోడ పత్రికను (పోస్టర్) ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో పోలీసులు మరియు గ్రామ ప్రముఖులు కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఉత్సవాల వివరాలను వెల్లడించారు:ప్రధాన కార్యక్రమాలు:ఫిబ్రవరి 15 (ఆదివారం)మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఉదయం7:15 గంటల నుండి శ్రీ స్వామి వారికి అభిషేక మహోత్సవాలు నిర్వహించబడతాయి.ఫిబ్రవరి16 (సోమవారం): ఉదయం10:35 గంటల నుండి భారీ ఎడ్లబండ్ల పోటీలు నిర్వహించనున్నారు. పోటీల అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేయబడుతుంది.ఎడ్లబండ్ల పోటీలలోపోటీలో గెలుపొందిన విజేతలకు ఈ క్రింది విధంగా బహుమతులు అందజేస్తారు.ప్రథమ బహుమతి పావు తులం బంగారం,ద్వితీయ బహుమతి పది తులాల వెండి,తృతీయ బహుమతిఎనిమిది తులాల వెండి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరుకానున్నారు. బ్రహ్మశ్రీ అహోబిలం దీపక్ శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా జరగనున్నాయి. ఈ వేడుకల్లో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామస్తులు కోరుతున్నారు.ఈ ఈ కార్యక్రమంలో సర్పంచ్ బిళ్ళకురి తిరుపతి, మాజీ సర్పంచ్ మెరుగు మురళి గౌడ్, ఉప సర్పంచులు గంద్ర ప్రతాప్ రావు, అల్లం శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ జగదీష్ మరియు నక్క సురేష్, సుద్దాల సురేష్, అల్లం తిరుపతి, భూషణవెని అశోక్ గ్రామస్తులు పాల్గొన్నారు.




## అవకాశం ఇవ్వండి...

## నాయకుడిగా కాదు సేవకుడిగా పనిచేస్తా

మీ కొడుకుగా మీ ముందుకు వస్తున్న ఆశీర్వదించండి

10 వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి బోరెల్లి మహేష్

**కొల్లాపూర్ నియోజక వర్గం నేషనలిస్ట్ వాయిస్**

కొల్లాపూర్ మున్సిపల్ ఎన్నికల పురస్కరించుకొని 10వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి ఎన్నికల ప్రచారంలో భాగంగా గడప గడపకు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రజాపాలన ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేయాలని, కాంగ్రెస్ అభ్యర్థి బోరెల్లి మహేష్ ఇంటింటి ప్రచారంలో భాగంగా ప్రజలను కోరారు. రెండేళ్ల కాలంలోనే పట్టణంలో చాలా అభివృద్ధి జరిగిందని సిసి రోడ్లు, డ్రైనేజీలు నిర్మించామన్నారు. పేదలు మధ్య తరగతి బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన ప్రతి పేద కుటుంబాలకు రేషన్ కార్డులు అందజేసి ప్రతి వ్యక్తికి ఆరు కేజీల చొప్పున ఉచిత సన్న బియ్యం పంపిణీ చేస్తుందని తెలిపారు. అలాగే రెండు వందల యూనిట్లు లోపు వినియోగించే పేద బలహీన కుటుంబాలకు ఉచిత విద్యుత్ సరఫరా అందజేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలిపారు. అలాగే 10వ వార్డును సుందరంగా తీర్చిదిద్దుతానని ఈ ఒక్క అవకాశం కల్పిస్తే అభివృద్ధి అంటే ఏమిటో చూపెడతానని స్పష్టం చేశారు. 10వ వార్డ్ అభ్యర్థిగా చేతి గుర్తుకు ఓటు వేస్తే వార్డు ప్రజలకు జీవితాంతం సేవ చేసే రుణం తీర్చుకుంటానని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డు అభ్యర్థి బోరెల్లి మహేష్, బోరెల్లి సంగెం సీనియర్ నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# ముచ్చింతల బిఆర్ఎస్ అధ్యక్షుడిగా భానూరి శివశంకర్ ఏకగ్రీవ ఎన్నిక

## గ్రామంలో జరిగిన సమావేశంలో నియామక పత్రం అందజేసిన నాయకులు.

**శంషాబాద్. ఫిబ్రవరి 8. నేషనలిస్ట్ వాయిస్ .**

శంషాబాద్ మండలంలోని ముచ్చంతల గ్రామ బి ఆర్ ఎస్ అధ్యక్షుడిగా భానూరి శివశంకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు . ఆదివారం గ్రామంలో జరిగిన సమావేశంలో భానూరి శివ శంకర్ను అధ్యక్షుడిగా ఎన్నుకోవడంతోపాటు నూతన కమిటీని శంషాబాద్ మండల శాఖ అధ్యక్షుడు మాచర్ల మోహన్ రావు ప్రకటించారు . ఈ కార్యక్రమమానికి ముఖ్య అధ్యక్షులుగా మండల పరిషత్ మాజీ అధ్యక్షులు దిద్యాల జయమ్మ శ్రీనివాస్. డీసీసీబీ డైరెక్టర్ బుర్కుంట సతీష్. రాష్ట్ర ఎస్సి ఎస్ టి కమిషన్ మాజీ సభ్యుడు చిలకమర్రి నర్సింహా. మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ పాషా. ముచ్చింతల గ్రామ నాయకుడు జొన్నాడ రాఘవేందర్ ( పాల్మాకుల సొసైటీ డైరెక్టర్) సమక్షంలో ఎన్నిక నిర్వహించారు. అనంతరం భానూరి శివశంకర్కు నియామక పత్రాన్ని అందజేశారు. గ్రామ



కమిటీ ఉపాధ్యక్షులుగాజొన్నాడ శ్రీకాంత్. బీర్ల మనోహర్.ప్రధాన కార్యదర్శి గకడల పెద్ద శేఖర్ .కార్యదర్శి గ బీర్ల క్రాంతి కుమార్.జాయింట్ సెక్రెటరీ గచాకలి చంద్రయ్య. కోశాధికారి గచాకలి వెంకటేష్. కార్యవర్గ సభ్యులు గకత్తుల ప్రవీణ్ కుమార్.అల్లం రవి గౌడ్.భానూరి రాజ్ కుమార్.కందూరి రాఘవేందర్ గౌడ్. అనీమోనీ నరసింహ.జొన్నాడ రవి.కత్తుల చంద్రమోహన్.ఎండి సాదక్. లడ్డు లను ఎన్నుకున్నారు.యూత్ అధ్యక్షులు గకత్తుల వినోద్.ఉపాధ్యక్షుడు గయసారం శ్రీకాంత్ గౌడ్.బీసీ సెల్ అధ్యక్షులు గబీర్ల చంద్రశేఖర్. ఎస్సీ సెల్ అధ్యక్షులు జొన్నాడ సుందర్ రాజ్.మైనార్టీ అధ్యక్షులు గఎండి సికిందర్.మహిళా విభాగం



అధ్యక్షురాలు గభానూరి రమాదేవి (1వ వార్డు మెంబర్). నీ నియమించారు. సీనియర్ నాయకులు జొన్నాడ రాఘవేందర్ మల్లపురం సురేందర్ రెడ్డి జొన్నాడ సామెల్కత్తుల చంద్రబాబు వడ్ల రాజు చారి కావలి పట్టాభి (4వ వార్డు మెంబర్)కత్తుల సత్తయ్యభానురి నర్సింహా అల్లం యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# కొల్లాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి చేశాం.. అభివృద్ధి ని చూసి ఓటు వెయ్యండి

### కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి

### 19 వార్డు కౌన్సిలర్ అభ్యర్థి మౌనిక అశోక్ ముదిరాజ్

**కొల్లాపూర్ నియోజక వర్గం నేషనలిస్ట్ వాయిస్**

కొల్లాపూర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి 19వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి మౌనిక అశోక్ ముదిరాజ్ అత్యధిక ఓట్లతో గెలుపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారం బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో 19వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి మౌనిక అశోక్ ముదిరాజ్ ను గెలిపించాలని ప్రచారం నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి. 19వ వార్డు ఎన్నికల ప్రచారంలో భాగంగా వార్డు ప్రజలకు కాంగ్రెస్ చేస్తున్న మోసాలపై దొంగ హామీలపై ప్రజలకు వివరించడం జరిగింది. బలమైన శక్తిగా బీఆర్ఎస్ పార్టీ ఎందుకు ఈ మాట అంటున్నాను అంటే ఒక జిల్లా మంత్రి ఒక జిల్లాకు ఇంచార్జ్ ను కాకుండా కొల్లాపూర్ కే పరిమితం చేసింది బీఆర్ఎస్ పార్టీ. కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ లో గెలవలేము అని తెలిసి కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేస్తూ చేరికలు చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ అన్ని హామీలు అమలు చేసి ఉంటే ఎందుకు ఇంత భయం. గడప గడపకు బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ గారి పైన మంచి స్పందన ఉంది. కేసీఆర్ లేని లోటు ప్రజలకు స్పష్టంగా తెలుస్తుంది. కరోనా కష్ట కాలంలోనూ రైతులకు రైతుబంధు వేసి ఆదుకున్న రైతుబాంధవుడు కేసీఆర్. అధికారంలోకి వచ్చిన రెండేండ్లలో 3 సార్లు రైతుబంధు ఎగవేసి రైతులను ముంచిన రైతు ద్రోహి కాంగ్రెస్ పార్టీ. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






# 11వ వార్డ్ లో విజయం దిశగా దూసుకుపోతున్న కారు గుర్తు

### టిఆర్ఎస్ పార్టీ 11వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి నస్రిన్ రుక్కు

### 11 వ వార్డ్ కౌన్సిలర్ గా ఆశీర్వదించి గెలిపించండి

**కొల్లాపూర్ నియోజక వర్గం నేషనలిస్ట్ వాయిస్**

కొల్లాపూర్ మున్సిపల్ పరిధిలో టిఆర్ఎస్ పార్టీ తరపున మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి బలపరిచిన అభ్యర్థి 11వ వార్డు కౌన్సిలర్ ఎండి. నస్రిన్ రుక్కు. ఇంటింటి ప్రచారంలో భాగంగా ఆప్యాయంగా, మర్యాదపూర్వకంగా కలుస్తూ 11వ వార్డు లోని ప్రజలు కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించాలని టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎండి. నస్రిన్ రుక్కు 11వ వార్డ్ ఓటర్లను కోరారు. ఓటర్లు ఎండి. నస్రిన్ రుక్కు కు జై కొడుతూ టిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని అన్నారు. అభ్యర్థి ఎండి. నస్రిన్ రుక్కు మాట్లాడుతూ 20 సంవత్సరాల నుండి కొల్లాపూర్ లో ప్రజా జీవితంలో ఉన్నానని 11వ వార్డు అభివృద్ధికి తోడ్పటు అందిస్తానని, 11వ వార్డ్ అభివృద్ధి తమ ధ్యేయమని, 11వ వార్డ్ అభివృద్ధి కొరకు ఎవరితోనైనా పోరాడతానని, ప్రజల అభివృద్ధి కోసం వార్డు అభివృద్ధి కోసం పాటు పడతానని ప్రజలకు వాగ్దానం చేసారు. 11వ వార్డు ప్రజలు ఎవరికి ఎప్పుడు ఏ కష్టం, ఏ ఆపద వచ్చిన వచ్చి ప్రత్యక్షంగా కలవగలనని మీ సమస్యల పరిష్కారం కోసం ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని 11వ వార్డు సభ్యులకు ఎండి. నస్రిన్ రుక్కు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి ఎండి నస్రిన్ రుక్కు, వార్డు ఇన్చార్జి ప్రజా ప్రతినిధులు, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, వార్డు సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




# 17వ వార్డులో కారు గుర్తు జోరు - హస్తం గుర్తు బేజారు

### 17వ వార్డులో జోరందుకున్న కారు

### 17వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పసుపుల కృష్ణ

### సీనియర్ నాయకులు గోవింద్ శ్రీధర్ రెడ్డి,

### 17వ వార్డు ఇంచార్జ్ మాజీ సర్పంచ్ రంజిత్ కుమార్

**కొల్లాపూర్ నియోజక వర్గం నేషనలిస్ట్ వాయిస్**

కొల్లాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా టిఆర్ఎస్ పార్టీ తరపున మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి బలపరిచిన 17 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పసుపుల కృష్ణ కారు గుర్తుకు ఓటు వేసి వెయించి గెలిపించాలిని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం మోస పూరిత హామీలు ఇచ్చి అలవికాని 6 గ్యారంటీలు చెప్పి మోసం చేసి అధికారంలోకి వచ్చిన వంద రోజులో అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటినా తెలంగాణ అభివృద్ధిని, తెలంగాణ ప్రజలని గాలికి వదిలేశారు. ఇప్పుడు కూడా మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ నాయకులు మళ్లీ అలవికాని హామీలు ఇస్తున్నారు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని చెప్పి ఓట్లు అడుగుతారు మోసపోవద్దు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజల దగ్గరికి ఏ మోకాం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారో ప్రజలకు అర్థం కావడం లేదు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేద్దాం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించకుందాం అని 17వ వార్డులో ఇంటింటికీ ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ తప్పుడు హామీలను ప్రజలకు వివరించడం జరిగింది. 17వ వార్డులోని ప్రజలు అభ్యర్థి పసుపుల కృష్ణను ఆదరిస్తూ ఆశీర్వదిస్తూ అత్యధిక ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తామని ప్రజలు హామీ ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గోవిందు శ్రీధర్ రెడ్డి, చెల్లెపాడు సర్పంచ్ నరసింహా, కోప్పునూరు మాజీ సర్పంచ్ రాజేశ్వర్ రెడ్డి, తగరం కురుమయ్య, స్వామి, కేతపాగా సుదాకర్, వంశీ, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# నంగునూర్ మండలం గట్లమల్యల గ్రామంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న వంగ రాజేశ్వర్ రెడ్డి

**నంగునూరు నేషనలిస్ట్ వాయిస్**

సిద్దిపేట జిల్లా నంగునూర్ మండలం గట్లమల్యల గ్రామానికి చెందిన గోజిగాల బిక్షపతి ఆహ్వానం మేరకు వంగ రాజేశ్వర్ రెడ్డి గారు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా ముచ్చటించారు. అనంతరం అదే గ్రామంలో బుద్ధి పోషయ్య గారి కూతురు నూతన వస్త్రాల అలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారికి ఆశీర్వాదాలు అందజేశారు తదుపరి మంగళరహపు నర్సింలు గారి తండ్రి రాములు గారు మరణించిన విషయం తెలుసుకుని వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కష్టకాలంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అలాగే గట్లమల్యల సీతారాంపల్లి గ్రామానికి చెందిన బత్తుల వెంకట్, బాలయ్య గారి తండ్రి మల్లయ్య గారు ఈ రోజు మరణించగా, వారి కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ, ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని సూచించారు.




# మరో సారి మానవత్వం చాటుకున్న యువ నాయకుడు

### అన్న అంటే నేను ఉన్న అంటాడు

### మెరుగు నరేష్ గౌడ్

**వెల్గటూర్ ఫిబ్రవరి 08 (నేషనలిస్ట్ వాయిస్)**

వెల్గటూర్ గ్రామానికి చెందిన రేగుంట రాజమ్మ అనారోగ్యం తో మరణించగా వారి కుటుంబానికి ఆంజనేయ ఆలయ కమిటీ చైర్మన్ మెరుగు నరేష్ గౌడ్ 50 కిలోల బియ్యం ను అందజేయడం జరిగింది. గతంలో కూడా చాలా మందికి సహాయం చేయడం జరిగింది. ఇక ముందు కూడా ఎలాంటి సహాయం అయినా చేయడానికి నేను ఎల్లప్పుడు ముందు ఉంటా అని అనడం జరిగింది.వెల్గటూర్ గ్రామానికి సంబంధించిన ఏ సమస్యకైనా నా వంతు సహాయ సహకారాలు ఉంటాయాన్నారు. మంచి కార్యక్రమాలకు నేను ఎప్పుడు కూడా సిద్ధంగా ఉంటా అన్నాడు. ఈ కార్యక్రమంలో వెల్గటూర్ గ్రామ సర్పంచ్ బంధమీది కవిత -గోపి, వార్డ్ సభ్యులు ఎనగందుల నరేష్, రంగు సుజాత -మారుతీ,గుమ్మల వెంకటేష్,గోపతి నరేష్, రేగుంట నర్సయ్య, సిరిపురం కృష్ణ, మూగల శేఖర్, రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.



# హర్షన్న రాకతో గులభీమయమైన చుక్కయపల్లి గ్రామం

### టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి

### ఎన్నికల ఇన్చార్జి ఆలిపుర్ వెంకటేశ్వర్ రెడ్డి

### మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి

**కొల్లాపూర్ నియోజక వర్గం నేషనలిస్ట్ వాయిస్**

కొల్లాపూర్ నగర పంచాయతీ పురపాలిక మునిసిపల్ ఎన్నికల్లో భాగంగా కొల్లాపూర్ మాజీ శాసనసభ్యులు బీరం హర్షవర్ధన్ రెడ్డి రాకతో చుక్కాయిపల్లి గ్రామ 2వ, 3వ వార్డు, గులాబీమయంతో నిండినందుకు, గ్రామ ప్రజలు హర్షద్వనాలతో! స్వాగతం పలుకుతూ హర్షవర్ధన్ రెడ్డి గారికి హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. చుక్కయపల్లి గ్రామ ప్రజలు భారీ ర్యాలీతో గడప గడపకు వెళ్లి ప్రచారం చేస్తూ, తమ అమూల్యమైన ఓటును బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన 2వ వార్డు,3వ వార్డు అభ్యర్థులైన కుమ్మరి పద్మ శేఖర్, బందారు వెంకటరమణమ్మ చంద్రశేఖర్ గార్లకు తమ అమూల్యమైన ఓటును కారు గుర్తుపై వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా భారీ ర్యాలీతో పాల్గొన్న కొల్లాపూర్ నియోజక వర్గ మాజీ శాసనసభ్యులు భీరం హర్షవర్ధన్ రెడ్డి, ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ! ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు అమలు కానీ హామీలు ఇచ్చి, ప్రజలను ఎంతగా మోసం చేసిందో పూర్తిగా వివరించి, తమ అమూల్యమైన ఓటును కారు గుర్తుకు వేయాలని హర్షవర్ధన్ రెడ్డి చుక్కయ్య పల్లి గ్రామ నడిబొడ్డులో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. కాబట్టి దయచేసి మోసపూరిత వాగ్దానం నమ్మి మోసపోయారు కాబట్టి ప్రస్తుతం మీ గ్రామ అభివృద్ధి కోసం మీ గ్రామ శ్రేయస్సు కోసం, మీ ముందు వస్తున్న భారత రాష్ట్ర సమితి బలపరిచిన రెండో వార్డు, మూడో వార్డు కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించి పుట్టిన నేలకు, రుణం తీర్చుకోవాలని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. మళ్లీ రేపు రాబోయే రోజుల్లో కచ్చితంగా కెసిఆర్ ప్రభుత్వం మళ్ళీ వస్తుందని, మళ్లీ కెసిఆర్ ముఖ్యమంత్రి అవుతారని, మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ప్రజల ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, రాష్ట్ర భారత రాష్ట్ర సమితి పార్టీ మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జి అల్లిపూర్ వెంకటేశ్వర్ రెడ్డి, ఈ ప్రచార కార్యక్రమంలో తాలూకా మాజీ ప్రజా ప్రతినిధులు, మండల మాజీ ప్రజా ప్రతినిధులు, వార్డు లోని సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.




## వ్యవసాయ కమిటీ మాజీ చైర్మన్ దాయం విక్రం రెడ్డి స్మారక స్తూపానికి భూమి పూజ చేసిన వెంపటి నాయకులు

**నేషనలిస్ట్ వాయిస్ / తుంగతుర్తి**


వెంపటి గ్రామంలో గత కొద్దిరోజుల క్రితం వ్యవసాయ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దాయం విక్రం రెడ్డి మరణించడం జరిగింది దానికిగాను అన్ని పార్టీల నాయకులు కలిసి గ్రామ తీర్మానంతో విక్రం రెడ్డి గారి స్మారక స్తూపానికి బస్టాండ్ వద్ద భూమి పూజ చేయడం జరిగింది దీనికిగాను గ్రామ నాయకులు అందరు కలిసి విక్రం రెడ్డి స్మారక స్థూపానికి భూమి పూజ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచి తప్పెట్ల ఎల్లయ్య ఉపసర్పంచ్ దాసరి మంజుల దాయం ఝాన్సీ రెడ్డి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు తప్పెట్ల శంకర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రవి వార్డ్ మెంబర్లు పులుగుజ్జ నర్సయ్య వేల్పుల మహేష్ మురగుండ్ల వీరయ్య పుల్లూరు జగదీష్ భాష బోయిన వెంకన్న కోరుకొప్పుల చంద్రయ్య గాజుల యాదగిరి సగం నరసయ్య గుండ్ల శేఖర్ దాయం సంజీవరెడ్డి ముదిరాజ్ కమిటీ సభ్యులు ఇండ్ల సోమయ్య తదితరులు అన్ని పార్టీలకు అతీతంగా పాల్గొని భూమి పూజ చేయడం జరిగింది



## హిందు వాహిని రాజగోపాల్ పేట గ్రామ కమిటీ ఎన్నిక

**నంగునూరు నేషనలిస్ట్ వాయిస్**

నంగునూరు మండలం రాజగోపాల్ పేట గ్రామంలో హిందు వాహిని జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ మండల అధ్యక్షులు సూర్య ప్రధాన కార్యదర్శి గోవిందారం సాయికుమార్ గారి ఆధ్వర్యంలో గ్రామ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా పోలోజు సాగర్ ఉపాధ్యక్షులుగా కొంక శివకుమార్ ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్ కోశాధికారిగా ఖాతా రాజశేఖర్ కార్యదర్శిగా ఖాత పరశురాములు ప్రచార కార్యదర్శిగా ఆకారం స్వామి గౌరవాధ్యక్షులుగా నాంపల్లి నరేష్ గౌరవ సలహాదారులుగా సాయికుమార్ మహేష్ కార్యవర్గ సభ్యులుగా విద్యాసాగర్ ఆకుబత్తిని నర్సింలు మహేష్ ప్రవీణ్ మహేష్ నియమించబడ్డారు గ్రామంలో వారికి పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.



## మీ ఆడ బిడ్డగా మీ ముందుకు వస్తున్న ఆశీర్వదించండి

**7వ వార్డ్ అభివృద్ధి చేసి చూపిస్తా**

**7వ వార్డు టిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి**

**దండుగుల వెంకటమ్మ బండల వెంకటస్వామి**

కొల్లాపూర్ మున్సిపాలిటీ టిఆర్ఎస్ పార్టీ తరుపున మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి బలపరిచిన 7వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి దండుగుల వెంకటమ్మ బండల వెంకటస్వామి. అభ్యర్థి దండుగుల వెంకటమ్మ బండల వెంకటస్వామి మాట్లాడుతూ ప్రతి ఒక్క కుటుంబానికి సంక్షేమం అందించిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వానిది అని ఈ సందర్భంగా అన్నారు. మున్సిపల్ ఎన్నికల రణభేరి మోగించి టిఆర్ఎస్ కార్యకర్తలతో వార్డు ప్రజలతో ఇంటింటి ప్రచారంలో జోరుగా దూసుకుపోతున్న టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దండుగుల వెంకటమ్మ బండల వెంకటస్వామి. జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించి ప్రతి ఒక్కరి ఆశీర్వాదం తీసుకున్న దండగుల్ల వెంకటమ్మ బండల వెంకటస్వామి. 7వ వార్డు ప్రజల నుంచి ఎనలేని ప్రజాదరణ తో ప్రజలు ఆశీర్వదిస్తున్నారు. టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి గులాబీ జెండా రెపరెపలాడించాలి అని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి ఉత్త హామీలను నమ్మి మోసపోవద్దని ఈసారి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధిచెప్పలని 7వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి దండుగుల వెంకటమ్మ బండల వెంకటస్వామి ఈ సందర్భంగా అన్నారు. ఈ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో 7వ వార్డు సభ్యులు దండుగుల వెంకటమ్మ బండల వెంకటస్వామి, మాజీ ప్రజా ప్రతినిధులు, వార్డు ఇన్చార్జి నాయకులు, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు, మహిళలు యువకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# మీకు మాటిస్తున్నాం

## ఇంద్రేశం మున్సిపాలిటీ అభివృద్ధి మా బాధ్యత

**అధికార పార్టీకి ఓటేస్తేనే సమగ్రాభివృద్ధి.**

**రేవంత్ పాలనలో ప్రగతి పథంలో పట్టణాలు.**

**కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి.**

**అభివృద్ధికి బాటలు వేయండి.**

**మెదక్ పార్లమెంట్ ఇన్చార్జి నీలం మధు ముదిరాజ్, కాట శ్రీనివాస్ గౌడ్.**

**ఇంద్రేశం మున్సిపాలిటీలో ఇరువురు నేతల ప్రచారం.**

**పటాన్చెరు/ నేషనలిస్ట్ వాయిస్ :**

రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీ స్థానిక ఎన్నికల్లో గెలిస్తేనే అభివృద్ధి సాధ్యపడుతుందని కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపిస్తే మీ అభివృద్ధి బాధ్యత మాదంటూ మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు, పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ అన్నారు.ఆదివారం ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలో ఇరువురు నేతలు ఆయా వార్డు కాంగ్రెస్ అభ్యర్థులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు అమలు చేస్తూ ప్రతి ఇంటికి సంక్షేమం ప్రతి వాడకు అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పాలన కొనసాగిస్తుందన్నారు. నూతనంగా ఏర్పడిన ఇంద్రేశం మున్సిపాలిటీ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న 15 కోట్ల ప్రత్యేక నిధులతో ఈ ప్రాంతానికి అవసరమైన మౌళిక వసతుల అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా పటాన్ చెరు నుంచి ఇంద్రేశం వచ్చే ప్రధాన రహదారిని విస్తరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఇప్పటికే జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి తో మాట్లాడి నిధుల మంజూరు విషయంలో హామీ తీసుకున్నామని తెలిపారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీకి ఓటు వేస్తే అభివృద్ధి సాధ్యపడుతుందని ప్రజలంతా విజ్ఞతతో ఆలోచించి చేయి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఇంద్రేశం పీసీసీ ఇంచార్జ్ పారిజాత నరసింహ రెడ్డి, స్థానిక నాయకులు, కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## తొర్రూరు పట్టణ అభివృద్ధి కోసం కాంగ్రెస్, సిపిఐ కలిసి పని చేద్దాం - ఎమ్మెల్యే.యశస్విని రెడ్డి

**తొర్రూర్ ఫిబ్రవరి 08(నేషనలిస్ట్ వాయిస్)**

తొర్రూరు పట్టణం దినదిన అభివృద్ధి చెందుతున్న పరిస్థితుల్లో మౌలిక వసతుల ఏర్పాటులో తీవ్రంగా వెనుకబడి ఉన్నదని స్థానిక ఎమ్మెల్యే యశస్వి రెడ్డి గారు అన్నారు. యశస్విని రెడ్డి మాట్లాడుతూ గత పాలకులు 15 సంవత్సరాలు ఎమ్మెల్యేగా మరియు మంత్రిగా పనిచేసిన గాని తొర్రూరు పట్టణ అభివృద్ధి కోసం ఏమాత్రం పాటుపడలేదని రెవెన్యూ డివిజన్ గా ఏర్పడిన తర్వాత రావలసిన ప్రభుత్వ కార్యాలయాలు రాకపోగా ఇక్కడ నుంచి నీటిపారుదల శాఖ ఆఫీసు ఆర్ అండ్ బి డి ఆఫీసు తదితర ఆఫీసులు తరలి వెళ్లాయని అన్నారు. తొర్రూరు పట్టణాన్ని జిల్లా మంత్రి , పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , రెవెన్యూ శాఖ మంత్రి తొరూరు పట్టణాన్ని దత్తత తీసుకోవడం వల్ల పట్టణ అభివృద్ధి సత్వరంగా అభివృద్ధి చెందుతుందని చెబుతూ, పట్టణ,అభివృద్ధికి స్థానిక సిపిఐ పార్టీ శ్రేణులు, కూడాకలిసి,రావడం,అభినందనీయమని అన్నారు. గతంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇళ్ళని అర్హులైన పేదవాళ్ళకి ఎన్నికల కోడ్ పోయిన తర్వాత వెంటనే పంచుతామని అదేవిధంగా విశ్రాంతర ఉద్యోగస్తులకు ఇబ్బంది లేకుండా ఏ టి ఓ ఆఫీసును ఏర్పాటు చేస్తామని అలాగే ఈ ప్రాంత ప్రజలకు తీవ్ర సమస్యగా ఉన్నటువంటి ఫైర్ స్టేషన్ ని కూడా ఏర్పాటు చేయడానికి తగు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అంతేకాకుండా ఈ తొర్రూరు పట్టణ ప్రాంత ప్రజలు మరియు మండల ప్రజలు మరియు పక్క మండలాల ప్రజలకు అణువుగా తోరూరులో సబరిస్తారు ఆఫీసు ఏర్పాటు చేస్తామని చెప్పారు. అంతేకాకుండా నిత్యం శ్రమ చేస్తూ పని చేస్తున్న హమాలీ సోదరులకు విశ్రాంతి భవనాన్ని కచ్చితంగా నిర్మించి వాళ్ళకి ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అట్లాగే ఇందిరమ్మ ఇళ్ళను కూడా ఈ ఏప్రిల్ నుంచి అర్హులైన వాళ్ళకి ఇస్తామని తోరూరు పట్టణానికి అదనంగా 15 ఇల్లు మంజూరికి ఆ శాఖ మాత్యులు అయినటువంటి శ్రీనివాస్ రెడ్డి గారు హామీ ఇచ్చారని దాని ద్వారా నిరుపేదల కల సహకారం అవుతుందని చెప్పారు. ఇంకా ఈ ప్రాంతంలో ఏ సమస్యలు ఉన్న సిపిఐపార్టీ,కార్యకర్తలకు ఇబ్బంది కలకుండా ఈ ప్రాంత అభివృద్ధి కోసం కలిసి పని చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెండు ఐదు ఆరు వార్డులలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు తోనం శ్రవణ్ చాపల బాబు రెడ్డి పెదగాని సోమయ్య గారెలు కూడా పాల్గొన్నారు సిపిఐ పార్టీ రాష్ట్ర నేత తమ్మెర విశ్వేశ్వరరావు ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఓమ బిక్షపతి తోరూరు మండల కార్యదర్శి బందు మహేందర్ తోరూర్ మండల సహాయ కార్యదర్శి గణపురం లక్ష్మణ్ పేరబోయిన కిరణం మరియు పట్టణకార్యదర్శి,ముదరబోయిన వెంకన్న, బండ కార్మిక సంఘ,నాయకులు, మంగళంపల్లి మల్లయ్య అదేవిధంగా రోడ్డు మీద అమాలిన నాయకులు వీరన్న సివిల్ సప్లై నాయకులు కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## మీ ఇంటి ఆడబిడ్డగా మీ ముందుకు వస్తున్న నన్ను ఆశీర్వదించండి

**19వ వార్డు అద్భుతంగా అభివృద్ధి చేసి చూపిస్తా**

**19వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి మౌనిక అశోక్ ముదిరాజ్**

**కొల్లాపూర్ నియోజక వర్గం నేషనలిస్ట్ వాయిస్**

కొల్లాపూర్ మున్సిపల్ పరిధిలో టిఆర్ఎస్ పార్టీ తరపున మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి బలపరిచిన అభ్యర్థి మౌనిక అశోక్ ముదిరాజ్. ఇంటింటి ప్రచారం చేస్తూ 19వ వార్డు లో టిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలతో, కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మౌనిక అశోక్ ముదిరాజ్ ని అఖండ మెజార్టీతో గెలిపించాలని 19వ వార్డ్ ఓటర్లను కోరారు. టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా కౌన్సిలర్ గా మౌనిక అశోక్ ముదిరాజ్ అను నేను పోటీ చేస్తున్నాను. నను అత్యధిక ఓట్లు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ జోరుగా ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది. ఓటర్లు మౌనిక అశోక్ ముదిరాజ్ కు జై కొడుతూ టిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటేస్తామని 19వ వార్డు ఓటర్లు హామీ ఇస్తున్నారు. అభ్యర్థి మౌనిక అశోక్ ముదిరాజ్ మాట్లాడుతూ 20 సంవత్సరాల నుండి కొల్లాపూర్ లో ప్రజా జీవితంలో ఉన్నానని 19వ వార్డు అభివృద్ధికి తోడ్పటు అందిస్తానని, ఇప్పుడు ప్రత్యక్ష రాజకీయాలలోకి వచ్చానని 19వ వార్డ్ అభివృద్ధి తమ ధ్యేయమని, 19వ వార్డ్ అభివృద్ధి కొరకు ఎవరితోనైనా పోరాడతానని, ప్రజల అభివృద్ధి కోసం వార్డు అభివృద్ధి కోసం, పాటు పడతానని ప్రజలకు వాగ్దానం చేసారు. 19వ వార్డు ప్రజలు ఎవరికి ఎప్పుడు ఏ కష్టం, ఏ ఆపద వచ్చిన వచ్చి ప్రత్యక్షంగా కలుస్తానని మీ సమస్యల పరిష్కారం కోసం ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని 19వ వార్డు సభ్యులకు మౌనిక అశోక్ ముదిరాజ్ హామీ ఇచ్చారు. టిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీ తో గెలిపించాలన్నారు. 19వ వార్డు మౌనిక అశోక్ ముదిరాజ్, వార్డు ఇంచార్జ్ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఈ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.



## విజయం వైపు దూసుకెళ్తున్న మూడవ వార్డ్ కౌన్సిలర్ బిజెపి అభ్యర్థి!! - కందునూరి సమత కుమార్

**సుల్తానాబాద్ ఫిబ్రవరి-08 నేషనలిస్ట్ వాయిస్**



సుల్తానాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మూడవ వార్డ్ బిజెపి పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి కందునూరి సమత కుమార్, ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్నారు. మూడవ వార్డు ఇంటింట ప్రచారంలో ప్రజల నుంచి ఆశిష్య స్పందన వస్తూ ప్రజలు ఓటర్లు, ఆదరిస్తూ ఆశీర్వదిస్తూ అత్యధిక మెజార్టీతో ఓట్లు వేసి గెలిపిస్తానని హామీ ఇస్తున్న ఓటర్లు, వార్డులోని ఓటర్లతో మమేకమై, ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్న అభ్యర్థి, కందునూరి సమత కుమార్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డులో గత కొన్ని సంవత్సరాలుగా మరుగున పడిన సుల్తానాబాద్ భూ,లక్ష్మి, దేవి అమ్మవారి గద్దే ప్రహరీ గోడ నిర్మిస్తానని తెలిపారు. అలాగే వార్డులోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన త్రాగునీరు, క్రమం తప్పకుండా వచ్చేలా చేస్తానని, శిథిలా వేస్తులో ఉన్న పైప్ లైన్ స్థానంలో నూతన పైప్ లైన్ నిర్మాణం చేపిస్తానని అన్నారు. సమత పుట్టింటి సారే కింద మన వార్డులోని ప్రతి ఆడబిడ్డకి పెళ్ళి కానుకగా, కుల మతాలకతీతంగా పెళ్లికి రెండు రోజుల ముందే ఐదు వేల నూట పదహారు రూపాయలు అందజేస్తానని తెలిపారు. వార్డులో పెన్షన్ తీసుకునే వృద్ధులు వితంతువులు దివ్యాంగులు పెన్షన్ నేరుగా అందించే ఏర్పాటు చేస్తానని అన్నారు. సగటు సామాన్యులు ఎవరైనా ఏ చిన్న సమస్య వచ్చిన నేనే మీ ఇంటికి వచ్చి సమస్యను పరిష్కరిస్తానని అవినీతి రహితమైన పరిపాలన అందిస్తానన్నారు. ప్రజల స్పందన బిజెపి ఓటు ప్రచారంలో కందునూరి సమత కుమార్ కు ప్రజలు ఓటు వేస్తామని స్పష్టంగా ప్రకటించారు. అలాగే అభివృద్ధి దిశగా మారుస్తానని హామీ ఇచ్చారు. మీ అందరి ఆశీర్వాదం మాపై ఉంచి భారీ మెజార్టీతో గెలిపించి వార్డు అభివృద్ధికి దోహదపడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు ప్రజలు మహిళలు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..



# అందరికీ నచ్చే సినిమా

హీరో శివాజీ నిర్మాతగా మారి తన సొంత బ్యానర్ శ్రీ శివాజీ ప్రొడక్షన్స్ పతాకంపై 2వ చిత్రంగా 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని' అనే చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో లయ శివాజీకి జంటగా నటించారు. రోహన్, ప్రిన్స్, అలీ, ధన్‌రాజ్, ఇమ్మాన్యుయేల్ ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. సుధీర్ శ్రీరామ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని ఈనెల 12న రిలీజ్ చేయబోతున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా ఈ చిత్ర ట్రైలర్ లాంచ్ ఈవెంట్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన దర్శకుడు అనిల్ రావిపూడి మాట్లాడుతూ, 'ట్రైలర్ చూశా. సూపర్‌గా ఉంది. చాలా నవ్వుకున్నా. డైరెక్టర్ సుధీర్ రైటింగ్, ప్రెజెంటేషన్ చాలా బాగుంది. ట్రైలర్ చూస్తుంటేనే సినిమా చూడాలని క్యూరియాసిటీ పెరిగింది. ఈ టీవీ విన్ వారు సక్సెస్ ఫుల్ సినిమాలతో ముందుకెళ్తున్నారు. శివాజీ టాలెంటెడ్ యాక్టర్, తెలుగు అమ్మాయి లయ సెకండ్ ఇన్నింగ్స్‌లో ముందుకెళు తున్నారు. ఆమె క్యారెక్టర్ సూపర్‌గా ఉంది. ఈనెల 12కి ఈటీవీ విన్‌లో రాబోతున్న ఈ సినిమా చూసి ప్రేక్షకులందరూ ఎంజాయ్ చేయడం పక్కా' అని అన్నారు. 'బండ్ల గణేష్ ఈ సినిమా కోసం సాంగ్ చేద్దాం అనగానే చేసేద్దాం అన్నాడు. బండ్ల గణేష్‌కు ఎంతో రుణపడి ఉన్నా. ఈ సినిమాలో అందరూ బాగా నటించారు' అని ప్రొడ్యూసర్, యాక్టర్ శివాజీ చెప్పారు. లయ మాట్లాడుతూ, 'ఇప్పటివరకు రత్నమాలగా గుర్తుపెట్టుకున్నారు. ఇప్పుడు ఉత్తరగా గుర్తు పెట్టుకుంటారని నమ్ముతున్నా' అని తెలిపారు.



# అంచనాలు పెంచేలా..

కథానాయకుడు నిఖిల్ తన 20వ చిత్రం 'స్వయంభు'తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ హిస్టారికల్ యాక్షన్ చిత్రానికి భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహించారు. సంయుక్త, నభా నటేష్ హీరోయిన్స్. పిక్సెల్ స్టూడియోస్ బ్యానర్ పై భువన్, శ్రీకర్ నిర్మించారు. ఠాగూర్ మధు సమర్పిస్తున్నారు. తాజాగా మేకర్స్ బిగ్ అప్డేట్ ఇచ్చారు. ఎంతగానో ఎదురుచూస్తున్న ఈ చిత్ర టీజర్ ఈనెల 11న రిలీజ్ కానుంది. టీజర్ అనౌన్స్మెంట్ పోస్టర్‌లో నిఖిల్ యాక్షన్ లుక్ అదిరిపోయింది. ఇప్పటివరకు రిలీజ్ చేసిన ప్రమోషన్ కంటెంట్ అద్భుతమైన రెస్పాన్స్‌తో సినిమా మీద భారీ అంచనాలను పెంచింది. ఇందులో తన పాత్ర కోసం నిఖిల్ పూర్తిగా ఫిజికల్ ట్రాన్స్‌ఫర్మేషన్ అవ్వడంతో పాటు ఇంటెన్స్ ట్రైనింగ్ తీసుకున్నారు. టాప్ టెక్నికల్ టీం ఈ సినిమాకి పని చేస్తోంది. రాజమౌళితో ఐకానిక్ సినిమాలు అందించిన కె.కె.సెంథిల్ కుమార్ డీఓపిగా పనిచేయడం విశేషం. 'కేజీఎఫ్, సలార్' ఫేం రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు. ఎం. ప్రభాహరన్, రవీంద్ర ప్రొడక్షన్ డిజైనర్స్. ఏప్రిల్ 10న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా రిలీజ్ కానుంది.



# ఐపీఎస్ సీతా పరశురామ్‌గా..

హీరో శ్రీవిష్ణు నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'మృత్యుంజయ్'. ఈ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ హుస్సేన్ షా కిరణ్ దర్శకత్వంలో తెరకెక్కుతోంది. రమ్య గున్నం సమర్పణలో లైట్‌బాక్స్ మీడియా, పిక్చర్ పర్‌ఫెక్ట్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్స్‌పై సందీప్ గున్నం, వినయ్ చిలకపాటి నిర్మిస్తున్నారు. బ్లాక్ బస్టర్ మూవీ 'సామజవరగమన' మూవీ తర్వాత శ్రీవిష్ణు, రేబా మోనికా జాన్ జంటగా నటిస్తున్నారు. శనివారం మేకర్స్ ఈ సినిమాలో రేబా మోనికా జాన్ పోషిస్తోన్న ఐపీఎస్ సీతా పరశురామ్ పాత్రకు సంబంధించిన ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఇది సినిమాపై మరింత క్యూరియాసిటీని పెంచేలా కనిపిస్తోంది. అందం, అభినయంతో కుర్రకారు హృదయాలను దోచుకున్న రేబా జాన్ ఈ చిత్రంలో మరో ఆసక్తికరమైన పాత్రలో కనిపించనుంది. ఆమె పాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌కు మంచి రెస్పాన్స్ వస్తోంది. ఈ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్‌లో ఆమె తనదైన నటనతో ఎలాంటి థ్రిల్స్ ఇవ్వనుందోనని అందరూ ఎదురు చూస్తున్నారు. ఈ చిత్రం ఈనెల 27న థియేటర్లలో సందడి చేయనుంది. డిఫరెంట్ ప్రమోషన్స్, ఇంట్రెస్టింగ్ కంటెంట్‌తో ఈ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకోవడానికి సిద్ధంగా ఉంది అని మేకర్స్ తెలిపారు.

## భిన్న స్పోర్ట్స్ డ్రామా చిత్రం



రోషన్ మాథ్యూ, విశాఖ్ నాయర్, ఇషాన్ ప్రధాన పాత్రల్లో అద్వైత్ నాయర్ తెరకెక్కించిన చిత్రం 'చథా పచ్చ : ది రింగ్ ఆఫ్ రౌడీస్'. షిహాన్ షౌకత్, రితేష్ ఎస్. రామకృష్ణన్ నిర్మించిన ఈచిత్రం మలయాళంలో విడుదలై సక్సెస్‌ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ నేపథ్యంలో ఈ మూవీని తెలుగులో ఈనెల 13న సురేష్ ప్రొడక్షన్స్ భారీ ఎత్తున విడుదల చేస్తోంది. ఈ సందర్భంగా రోషన్ మాథ్యూ మాట్లాడుతూ, 'మా మూవీని తెలుగులో రిలీజ్ చేస్తున్న సురేష్ ప్రొడక్షన్స్ టీంకు థ్యాంక్స్. మేం ఎంతో కష్టపడి ఈ సినిమాని తీశాం. మలయాళంలో ఈ చిత్రానికి మంచి స్పందన వచ్చింది. అద్వైత్‌కి ఇది మొదటి చిత్రం. కథ చెప్పినప్పుడు నేను చాలా ఎగ్జైట్ అయ్యాను. అయితే ఇందులో ఓ స్పెషల్ కేమియో క్యారెక్టర్ ఉంది. ఆ పాత్రకి మమ్ముట్టిని అప్రోచ్ అవ్వడం, మా కోసం ఆయన అంగీకరించడం గొప్ప విషయం. ఆయన పాత్ర ఈ సినిమాకి టర్నింగ్ పాయింట్‌లా ఉంటుంది' అని తెలిపారు. 'స్పోర్ట్స్ డ్రామాతో తెరకెక్కించిన ఈ మూవీని ఈనెల 13న రిలీజ్ చేయబోతున్నాం. ఈ చిత్రం అందరినీ ఆకట్టుకుంటుంది. సురేష్ ప్రొడక్షన్స్ నుంచి ఇలానే మంచి కంటెంట్ సినిమాల్ని అందిస్తాం' అని సురేష్ ప్రొడక్షన్స్ ప్రతినిధి ప్రవీణ్ చెప్పారు.




# నవ్వుతూనే ఉంటారు

విశ్వక్ సేన్, కయాదు లోహర్ జంటగా దర్శకుడు కె.వి.అనుదీప్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'ఫంకీ'. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ప్రేమికుల దినోత్సవం కానుకగా ఈనెల 13న థియేటర్లలో అడుగు పెట్టనున్న ఈ చిత్రం నుంచి ట్రైలర్ విడుదలైంది. శనివారం సాయంత్రం హైదరాబాద్‌లోని శ్రీరాములు థియేటర్‌లో ట్రైలర్ ఆవిష్కరణ వేడుక ఘనంగా జరిగింది. హీరో విశ్వక్ సేన్ మాట్లాడుతూ, 'ఈ సినిమా రెండు గంటల పది నిమిషాల పాటు మిమ్మల్ని నవ్విస్తూనే ఉంటుంది. ఫోన్ చూడాలనే ఆలోచనే రాదు. ప్రతి సన్నివేశం చూస్తూ నవ్వుకుంటారు. మీ స్నేహితులు, కుటుంబ సభ్యులతో కలిసి థియేటర్‌కి రండి. కడుపుబ్బా నవ్వుకుంటారు' అని తెలిపారు. 'ట్రైలర్ మీ అందరికీ నచ్చింది అనుకుంటున్నాను. అలాగే ఈ సినిమా కూడా మీ అందరికీ ఖచ్చితంగా నచ్చుతుంది' అని దర్శకుడు అనుదీప్ కె.వి.అన్నారు. నిర్మాత సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ, 'ట్రైలర్‌లో పంచ్‌లు బాగా పేలాయి కదా. సినిమా అంతా ఇలాగే ఉంటుంది. ప్రతి సన్నివేశం మిమ్మల్ని నవ్విస్తుంది. కామెడీ కోసం థియేటర్‌కి రండి. దర్శకుడు అనుదీప్ మిమ్మల్ని అసలు నిరాశపర్చడు. 'జాతిరత్నాలు'తో ఎలా ఆకట్టుకున్నాడో ఈ సినిమాతో కూడా అదే స్థాయిలో ఆకట్టుకుంటాడు' అని అన్నారు.

PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656